



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 19 జూలై 2025 పేజీలు 12


## సంక్షేమ పథకాల అమలు పట్ల...

# శ్రద్ధ వహించాలి

- దిశ వేదికగా అధికారులకు విశ్వేశ్వర్ రెడ్డి సూచన
- సమన్వయంతో పని చేయాలని ఆదేశం






రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (జూలై 18) :దిశ అంటే ఒక మార్గం, అభివృద్ధి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేలా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, దిశ ఛైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు.
విశ్వేశ్వర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. మిగతా 2లో

## "టార్గెట్లు కాదు... ప్రజలకు మేలు ముఖ్యం" : ఎంపీ ఈటల

- ప్రజా సమస్యలను ఎత్తి చూపిన 'దిశ' సమావేశం
- అధికారుల నిర్లక్ష్యాన్ని ఎలుగెత్తి చాటిన ఎమ్మెల్యేలు
- శాఖల సమీక్షల ద్వారా సమస్యలను పరిష్కరించాలని సూచన
- లేదంటే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరిక






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూలై 18):**మేడ్చల్ జిల్లాను పట్టణీకరణ చేయడం వల్ల ఉపాధి హామీ పథకం కార్డ్‌హోల్డర్లు 19 వేల మంది ఉపాధిని కోల్పోయారు. వారికి ఎలా ఉపాధిని కల్పిస్తారో చెప్పాలని ఒకరు, జిల్లాలో ఇంతకు ముందే నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ లను పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు కేటాయించలేదని, కేటాయించిన చోట సదుపాయాలు లేవని మరొకరు, జిల్లాలో అనేక మంది పేదలకు ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఇంకొకరు తెలిపారు. మిగతా 3లో

## కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న

# మాట నిలబెట్టుకోవాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- ప్రతి సంవత్సరం మహిళ సంఘాలకు ఋణాలపై వడ్డీలు చెల్లించాలి
- మహిళ సంఘాలకు 2.09 కోట్ల వడ్డీ చెక్కులను అందజేసిన సబితారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 18): సీఎం రేవంత్‌రెడ్డి కోటి మంది మహిళలను కోటీ శ్వరులను చేస్తానన్న మాట నిలబెట్టు కోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ప్రశ్నించారు. డీఆర్‌డీఏ సెర్ఫ్ ఆధ్వర్యంలో శుక్ర వారం కందుకూరు మం డలంలోని మిగతా 2లో

## మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుంది

- మహిళలు అన్నీ రంగాలల్లో ఎదిగి తోటి వారికి ఉపాధి కల్పించాలి
- ప్రభుత్వం వారికి అన్నీ రకాలుగా అండగా ఉంటుంది
- ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం,ఎమ్మెల్యే బుయ్యని వెల్లడి




**తాండూరు ,మేజర్ న్యూస్:(జూలై 18):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది అని, ఈ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్ లో శుక్రవారం నాడు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళశక్తి సంబరాలు జరిగాయి. మిగతా 3లో

## సంక్షేమ పథకాల అమలు పట్ల...

# శ్రద్ధ వహించాలి



**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంగా విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయితీ రాజ్, శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, పరిశ్రమలు, పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై, జాతీయ రహదారులు, గృహ నిర్మాణ శాఖ, మార్కెటింగ్, అటవీ, ఇరిగేషన్, ఆర్అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పథకాలు అమలుపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఎంపీ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు,వాటి ప్రయోజనాలు, ఎంత సబ్సిడీ అందుతుందనేది ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు తెలుసుకోవాలని, ప్రభుత్వ పథకాలపై గ్రామాలు, మండల, పట్టణ కేంద్రాల్లో సభల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో మష్రూమ్ (పుట్టగొడుగుల) పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, అదే విధంగా గాలివానకు జిల్లాలో ధ్వంసమైన జిల్లాలో పాలీహౌస్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులకు తెలిపారు.

అంగన్వాడీలు, పాఠశాలల్లో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని, గుడ్డుతో పాటు సోయామిల్క్ అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి ఎంపీ సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని చెరువుల్లో ఆంధ్రా, ఇతర రాష్ట్రాల నుంచి దళారీలు వచ్చి సొసైటీలను లీజుకు తీసుకుని చేపలు పట్టడంతో దళారులకు లాభం చేకూరుతుందని అన్నారు. జిల్లాలోని మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇప్పించి కావాల్సిన వలలను కూడా అందజేయాలని, తద్వారా స్థానిక మత్స్యకారులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని ఎంపీ సంబంధిత శాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ఇదివరకే నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని డబుల్ ఇండ్లకు సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. బ్యాంకు రుణాల విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, జిల్లాలో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలని ఎంపీ బ్యాంకర్లను ఆదేశించారు. ముద్ర, విశ్వకర్మ పథకాలతో పాటు చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా అభివృద్ధికి చెందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి సత్వరమే రుణాలు అందేలా చొరవ తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన, ఇతర రహదారులను పూర్తి చేయాలని, చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఎంపీ సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. అనంతరం చేవెళ్ల, రాజేంద్రనగర్ ప్రాంత రైతుల కోసం మిల్క్ సెంటర్ ఏర్పాటు చేయాలని దిశ కమిటీ సభ్యులు ఎంపీకి విన్నవించారు.

జిల్లాలోని ఆయా ఆసుపత్రుల్లో పశు సంవర్ధక శాఖ అధికారులు అందుబాటులో ఉండడం లేదని దిశా కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తేగా, ఆయన స్పందిస్తూ గోపాలమిత్ర పథకంలో భాగంగా అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పశువులకు సత్వరమే వైద్య సేవలు, సలహాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

దిశ సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ఎంపీ, కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

దిశ సమావేశంలో ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఉష, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న

# మాట నిలబెట్టుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** సామ నర్సిం హరెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి సంబురాలలో భాగంగా కందుకూరు, మహేశ్వరం మండలాల మహిళా సంఘాలకు మంజూరైన 2.09 కోట్ల వడ్డీ లేని ఋణాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని చె క్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ... గత ఐదేళ్లుగా వడ్డీలు వసూలు చేసి కేవలం రెండు సంవత్సరాల వడ్డి లేని ఋణాలు అందించడం భావ్యం కాదని అన్నారు.మిగ తా మూడు సంవత్సరాల వడ్డీలేని ఋణాలు తక్ష ణమే అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలు వస్తున్నాయని హడావుడిగా మహిళలు ప్రసన్నం చేసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని విమర్శించారు. అబద్దపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని, ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మహిళా సంఘాలు లోన్ అధిక మొత్తంలో తీసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సీనియర్ సిటీజన్ మహిళ గ్రూప్లకు ఏర్పాటు సంతోషం కాని, వారి లోన్ ఎక్కువ మొత్తంలో ఇచ్చే ప్రయత్నం చేయలన్నారు. 14 సంవత్సరాల కిషోర బాలికల సంఘాన్ని ఏర్పాటు పునరాలోచించాలని వాటిపై గ్రామ సమాఖ్య పర్యవేక్షణ ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామాలలో ఎన్ని సంఘాలు ఉన్నాయి, ఏఏ సంఘాలకు ఋణాలు అందుతున్నాయి, మిగితా వాటికి ఎందుకు రాలేదో సమీక్షించాలన్నారు. రాజశే ఖర్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే వడ్డీలేని ఋణాలు అందించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నందును వడ్డీ లేని ఋణాలు అందించలేదన్నారు. బ్యాంక్ లింకేజీతో సంబంధం లేకుండా ప్రతి మహిళలకు లక్ష రూపాయలు అందించాలని స్త్రీ నిధి నుండి ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వంలో ఫార్మా సిటీకి కోసం సేకరించిన 14 వేల ఎకరాలలో భూమిలో



మహిళలకు 100 ఎకరాలు కేటాయించి అందులో చిన్నచిన్న పరిశ్రమలకు ఎకరం, అర ఎకరం కేటాయించాలని ప్రభుత్వాన్ని సబితారెడ్డి కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, డీపీఎం యాదయ్య,ఏపీఎంలు కవిత, సత్యనారాయణ, కందుకూరు, మహేశ్వరం మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి, మనిషా, ఎంపీవో గీత, మహిళలు పాల్గొన్నారు.

## రాగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూలీలుగా మారిన విద్యార్థులు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 18) :విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులతో పలుగు పార చేత పట్టించి దినసరి కూలీల మాదిరిగా విద్యార్థులతో మట్టి పనులు చేయించిన ఘటన శుక్రవారం అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని రాగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెలుగు చూసింది.పాఠశాలలో విద్యార్థులను విద్యావంతులుగా మార్చాల్సిన ఉపాధ్యాయులు కూలీలుగా మారుస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.శుక్రవారం పీఎంశ్రీ పథకంలో భాగంగా రాగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు అవగాహన సధస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని పల్ పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు ఎంఈఓ జగదీశ్వర్ కూడా హాజరయ్యారు. అది అలా ఉండగా ఏకంగా ఎంఈఓ కళ్ళెదుటే ఈ ఉదాంతం జరిగింది.చెట్లకు గొయ్యి తీయడానికి, వాటికి నీళ్లు పోయడానికి కూలీలను పెట్టి పనిచేయించుకుంటే ఖర్చు అవుతుందని కక్కుర్తి పడి విద్యార్థులతో పలుగు పార పట్టించి,చిన్నారుల చేతులతో పనులు చేయించారు.అనంతరం వాటికి నీళ్లు పోయించారు బాలల కార్మిక వ్యవస్థను నిర్మించడం కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేసిన అవి అమలు కావడం లేదు అనడానికి శుక్రవారం రాగాన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వెట్టిచాకిరే ఓ ఉదాహరణ.18 సంవత్సరాలలోపు చిన్నారులకు బాలకార్మికుల నిర్మూలన చట్టం అమలు చేయాల్సి ఉంది. విద్యా బుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. పాఠ్యాంశాలను వినాల్సిన విద్యార్థులతో కూలీలతో మాదిరి పనులు చేయిస్తున్నారు. కూలీలతో చేయించవలసిన పనులను విద్యార్థులతో చేయించడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు మండిపడితున్నారు.దీనిపై సంబందిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థులకు బాలకార్మికుల చట్టాల పై అవగాహన కల్పించాల్సిన ఉపాధ్యాయులే వారి హక్కులను హరిస్తూ వెట్టి చాకిరి చేస్తుంటే బాల కార్మిక వ్యవస్థ దేశంలో ఎప్పటికీ సక్రమంగా అమలవుతుందోనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భారీ వర్షానికి పొంగిపొందుతున్న ఈసీ ఎంటేరు

### గత రాత్రి నుండి కురుస్తున్న బారి వర్షానికి వరద బీభత్సం





శంషాబాద్యం, మేజర్ న్యూస్ (జూలై 18) : నిన్న రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శంషాబాద్ మండల పరిధిలోని నానాజీపూర్, పలమకుల్, కాచారం సుల్తాన్ పల్లి మీదుగా ఎంటేర్ వాగు వరద నీటితో పరవళ్ళు తొక్కుతోంది పంట పొలాల్లోకి విస్తరించి ప్రవహిస్తోంది. ఇందుకు పోలీస్ అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని నానాజీపూర్ లో ప్రవహిస్తున్న వాగు వైపుకు ఎవరు వెల్ల వద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. రాబోయే రెండు రోజులపాటు భారీ వర్షాలు కురవనున్నాయని స్థానిక ప్రజలు వాగుల వద్దకు ఎవరు వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నానాజీపూర్ చెక్ డ్యామ్ వద్ద వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో అక్కడికి ఎవ్వరు వెళ్ళవద్దని పోలీసులు స్థానికులను హెచ్చరించారు.

# ప్రైవేటు బడికి టాటా.. ప్రభుత్వ బడికి బాట



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్నా మండల విద్యాధికారివెంకట్, ఎంపీడీఓ గ్యామా, ఉప తాహశీల్దార్ నర్సింలు.

**దోమ, మేజర్‌న్యూస్ (జులై 18):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ మండల పరిధిలో ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమం చక్కని ఫలితాలు ఇచ్చిందని ఉన్నారు. ప్రవేశాల సంఖ్య 100 దాటిందని ఇందులో 30 ప్రవేశాలు ప్రైవేట్ పాఠశాల నుండి రావడం సంతోషంగా ఉందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. మా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న సౌకర్యాలు నాణ్యమైన విద్యా బోధన గురించి అవగాహన కల్పించారు .దీంతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై ఆసక్తి కనబరుస్తున్నారు. చాలామంది పిల్లలు ప్రైవేట్ బడులను వీడి సర్కారు బడుల వైపు అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే మా పాఠశాలలో 100కు పైన అడ్మిషన్లు పూర్తి అయినాయి వాటిలో 30కి పైగా వివిధ ప్రైవేట్ పాఠశాల ల విద్యార్థులే ఉండడం విశేషం. గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు, మరియు మోడల్ స్కూల్లలో ఉన్న పోటీని తట్టుకొని 100 పైగా అడ్మిషన్లు కావడం సంతోషంగా ఉందని ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరు వరకు కొనసాగుతుందని ఇంకా అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రైవేటు బడులకు తమ పిల్లల్ని పంపే మిగతా తల్లిదండ్రులు కూడా డబ్బులు వృధా చేసుకోకుండా మన ఊరి బడిని సందర్శించి మీ అనుమానాలు నివృత్తి చేసుకోవాలని ,మీ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్చి ప్రతిదినము బడికి పంపిస్తే మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు వారి సర్వతో ముఖాభివృద్ధికి తమదే బాధ్యత అని మీ నమ్మకాన్ని వమ్ము చేయమని అంకితభావంతో పనిచేస్తామని ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం ముగ్గురు సభ్యుల బృందమైన దోమ మండల విద్యాధికారి వెంకట్, ఎంపీడీవో గ్యామా, డిప్యూటీ తాహసిల్దార్ నరసింహులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలను చూసి ప్రైవేటు బడుల నుండి వచ్చే విద్యార్థుల సంఖ్య పెరగడం చూసి పాఠశాల సిబ్బందిని అభినందించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, మల్లేశం, నరేందర్ రెడ్డి, జంగయ్య, నజురుద్దీన్, గోపాల్, వెంకటయ్యలు, బుచ్చిబాబు, శ్రీలత, పార్వతమ్మ, షహనాస్ బేగం, అనిత, శ్రీదేవి, తదితరులు ఉన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మండల అధికారులు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుంది




*మొదటిపేజీ తరువాయి...* ఈ కార్యక్రమానికి చీఫ్ విఫ్ పట్నంతో పాటు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహ ర్ రెడ్డి,జిల్లా అధికారులు, నియోజకవర్గం స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాల ను అమలు చేస్తుంది అని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వధ్యేయం అని అన్నారు.తాండూరు గ్రామీణ ప్రాంతాలకు 2646 ఎస్ఎచ్జి గ్రూప్‌లకు ఏడు కోట్ల 78 లక్షల వడ్డీ లేని రుణాలను వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం అని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహ ర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. తాండూరు పట్టణానికి బ్యాంక్ లింకేజీ ద్వారా అరవై మహిళ సంఘాలకు ఆరు కోట్ల పది లక్షలు, 887 మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం అని అన్నారు.

మహిళ సంఘాల్లో ఉండే మహిళలు ప్రమాదంలో మరణిస్తే పది లక్షలు,సాధారణంగా మరణిస్తే రుణ మాఫీ ఉంటుంది అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తు న్నారు అని అన్నారు.ఒక్కప్పుడు డబ్బు న్న అదానీ,అంబానీ లాంటి వారు పెట్రోల్ బాంక్‌లు ఏర్పాటు చేసుకునే వారు అని,ఇప్పుడు మహిళ సంఘాల వారు ఏర్పాటు చేసుకుంటున్నారు అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రాజకీయాల్లో వ్యాపార ల్లో మహిళలు ముందుకు రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఓ శ్రీనివాస్,తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి,తాం దూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, నేతలు దార సింగ్, డాక్టర్ సంపత్ కుమార్, అభిబ్ లాల,రవి గౌడ్,బంటు వేణుగోపాల్ తోపాటు తాండూరు టౌన్, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు, నేతలు పాల్గొన్నారు.

# “టార్గెట్లు కాదు... ప్రజలకు మేలు ముఖ్యం” : ఎంపీ ఈటల రాజేందర్




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుదీప్ చౌదరీ...

*మొదటిపేజీ తరువాయి...*

ఒక స్కూల్‌కు అనుమతి తీసుకుని రెండు మూడు చోట్ల స్కూల్స్ నడుపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేకుండా పోతోంది. బస్తీ దవాఖానాల డాక్టర్లు సరైన సమయానికి రావడం లేదు. వైద్య సదుపాయాల కల్పన కానరాకుండా పోతోంది. మున్సిపల్ ఏరియాల్లో మురుగు నీటి, మంచినీటి సరఫరా సక్రమంగా సాగడం లేదు. జిల్లాలో ప్రతి పాన్‌షాపులో గంజాయి విక్రయం జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. అనేక చోట్ల ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నా అధికారుల స్పందన లేదు.

ఈలా ఒకటి కాదు రెండు కాదు అనేక సమస్యలను ‘దిశ’ సమావేశంలో ఎమ్మెల్యేలు, కమిటీ సభ్యులు ఏకరువు పెట్టారు. ప్రభుత్వ, అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. వివిధ శాఖల పని తీరుపై దృష్టి సారించి సమీక్షలు నిర్వహించడం ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్, యంత్రాంగానికి వారు సూచించారు. లేని యెడల ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు.

**దిశ సమావేశం వివరాలు :**

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ సమన్వయ కమిటీ సమావేశం (దిశ) శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న పథకాల ప్రగతిని సమీక్షించారు. ఎమ్మెల్యేలు, దిశ కమిటీ నామినేటెడ్ సభ్యులు లేవనెత్తిన సమస్యలకు జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు ఇచ్చిన స్పందన కింది విధంగా ఉంది.

**ప్రోటోకాల్ పాటించడం లేదు – మల్లారెడ్డి ఆవేదన :**

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ,...

“నేను మంత్రిగా పనిచేశాను. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో దోహదం చేశాను. ప్రస్తుతం మేడ్చల్ ఎమ్మెల్యేగా ఉన్నాను. అయినా మున్సిపాలిటీల అభివృద్ధి కార్యక్రమాలకు నన్ను పిలవడం లేదు. ఓడిపోయిన వారిని పిలుస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం?” అని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇకపై అలా జరగకుండా చూడాలని కోరారు. మున్సిపాలిటీల్లో చెత్త ఏ చోట ఉంది అక్కడే ఉందని, జవహర్‌నగర్‌లో రాంకీ కంపెనీ మరో డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తోందని, దాన్ని ఆపాలని కలెక్టర్‌ను కోరారు.

**“మున్సిపల్ అధికారులు దిశకు ఎందుకు రాలేదు?”**
**– మర్రి రాజశేఖరరెడ్డి ప్రశ్న**

**మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ,...**

“దిశ మీటింగ్‌కు మున్సిపల్ అధికారులు ఎందుకు రాలేదు? మల్కాజిగిరిలో బ్యాంకర్లు రుణాలు ఇస్తున్నారా? కౌకూర్‌లోని భారతనగర్ కాలనీలో మంచినీరు, విద్యుత్ లేవు. మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిలో అనేక సమస్యలు ఉన్నాయి. ఈ ప్రాంతానికి 6 యూపీహెచ్సీలు మంజూరయ్యాయి. కానీ ఒక్క దానికి మాత్రమే స్థలాన్ని కేటాయించారు. మిగిలినవాటికి ఎప్పుడు కేటాయిస్తారు? డిగ్రీ, ఇంటర్ కాలేజీలు షిఫ్ట్ పద్ధతిలో నడుస్తున్నాయి. డిగ్రీ కాలేజీకి స్థలాన్ని కేటాయించాలి.”

అల్వాల్ హిందూ స్మశాన వాటికకు కేటాయించిన స్థలంలో డంపింగ్‌యార్డు నిర్మిస్తున్నారని, దాన్ని తక్షణమే నిలిపేయాలని డిమాండ్ చేశారు. జవహర్‌నగర్‌లో పేదలు ఇళ్లు నిర్మించుకుంటే, స్థానిక నాయకులు, రెవెన్యూ అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇవ్వకపోతే కూలగొ డుతున్నారని తెలిపారు. ఇది పద్ధతికాదని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**“ఉప్పల్‌లో ప్రభుత్వ భూములు కబ్జా” – బండారి లక్ష్మా రెడ్డి ఆరోపణ**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ,..**

“ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారు. దీనిపై ప్రశ్నించిన ఎమ్మార్వోను బెదిరించారు. ఎమ్మార్వోలకు పూర్తి స్థాయి సిబ్బంది అవసరం. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి. డిగ్రీ కాలేజీ, వంద బెడ్ల ఆసుపత్రికి స్థలాన్ని కేటాయించాలి. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో లిఫ్టులు ఏర్పాటు చేయాలి. మిడ్ డే మీల్ వర్కర్లకు వేతనాలు ఇవ్వడం లేదు. అనుమతి లేకుండా నడుస్తున్న స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి.” అని విద్యాశాఖ అధికారులకు సూచించారు.

**“టార్గెట్లు కాదు... ప్రజలకు మేలు ముఖ్యం” – ఎంపీ ఈటల**

**దిశ ఛైర్మన్, ఎంపీ ఈటల రాజేందర్:**

“ఎన్ని టార్గెట్లు సాధించామన్నదే కాదు, ప్రజలకు ఎంత మేలు చేశామన్నదే ముఖ్యం. వ్యవస్థలు పేదల కోసమే ఉండాలి. అధికారులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతే, వ్యవస్థల పట్ల కూడా అవిశ్వాసం పెరుగుతుంది. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మిగిలినవి పేదలకే ఇవ్వాలి. వాటిలో లిఫ్టులు, రోడ్లు, మంచినీరు, విద్యుత్, బస్సు సౌకర్యం, హాస్పిటల్, భద్రతా సౌకర్యాలు లేవు. వాటిపై కలెక్టర్ దృష్టి సారించాలి. యువతకు ఉపాధి, పేదలకు రేషన్ కార్డులు, ఫించన్లు ఇవ్వాలి. మున్సిపాలిటీల్లో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించాలి.” అని అన్నారు. బ్యాంకు కంట్రోలింగ్ అధికారుల హాజరు తప్పనిసరి చేయాలని సూచించారు.




జిల్లా అధికారులకు ఈటల సూచనలు...

**ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటాం**
**– కలెక్టర్ మను చౌదరి**

**కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ :**

“జిల్లాలో సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతాం. ఉపాధి హామీ కార్డుదారులను మెప్మాలో కలిపి ఉపాధి కల్పిస్తాం. డబుల్ బెడ్‌రూమ్ లలో స్థానిక కోటాను బట్టి అర్హులకు కేటాయిస్తాం. మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడతాం. ఇందిరమ్మ ఇళు ఇప్పటివరకు లభించనివారికి అర్హత ఉంటే రెండవ జాబితాలో మంజూరు చేస్తాం. బ్యాంకర్లు, మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రుణాల సమస్యలను పరిష్కరిస్తాం. అంగన్వాడీ స్కూల్స్ మరమ్మతులు చేపడతాం. నిజాంపేట డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలపై జాయింట్ ఇన్స్పెక్షన్ చేయిస్తాం.” అని తెలిపారు.

సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, దిశ కమిటీ సభ్యులు,జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పురాతన చెన్నకేశవ దేవాలయాన్ని కాపాడాలి



కందుకూరు,మేజర్న్యూస్ (జూలై 18): పురాతన చెన్నకేశవ దేవాలయాన్ని కాపాడాలని గ్రామస్తులు వేడుకున్నారు. కందుకూరు మండలంలోని బైరాగిగూడ గ్రామ సర్వేనంబర్ 413,414,461లో గల పురాతన చెన్నకేశ్వర స్వామి దేవాలయాన్ని శుక్రవారం గ్రామస్తులు సందర్శించారు. ఈసందర్భంగా పత్రిక ప్రకటనలో తెలుపుతూ... 400 సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయం ఆనవాళ్లు లేకుండా నిజాం కాలంలో గ్రామాలపై దాడులు చేసి బంగారం దోచుకువెళ్లే వారని పెద్దలు చెపుతున్నారని తెలిపారు. ఇటీవల ఎన్నారై పవన్రెడ్డి, ఇతరులతో చేతులు కలిపి గుడి ఆనవాలు లేకుండా పెద్ద పెద్ద యంత్రాలతో తవ్వకాలు మొదలు పెట్టారని పేర్కొన్నారు. ఇది వరకే గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధులు కోసం తవ్వకాలు చేశారని అన్నారు. ఈ సర్వేనంబర్లో అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తూ భారీ శబ్దాలతో గుట్టల పగలగొడుతున్నారని, చట్టుపక్కల వ్యవసాయ దారులు, జ్యోతిరావు పులే గురుకుల పాఠశాల, కళాశాలలు ఉన్నాయని విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. అక్రమ బ్లాస్టింగ్పై కందుకూరు ఆర్డీవో, తహసీల్దార్లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చారిత్రకమైన చెన్నకేశవ దేవాలయాన్ని ధ్వసం చేయడాన్ని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నామని, ఇట్టి దేవాలయాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో పండల సత్యనారాయణ, ఈసంపల్లి నగేష్, అందుగుల నరేందర్, పలుస వెంకటేష్, ఏనుగుల జంగయ్య, పలుస శివప్రసాద్ గౌడ్, అందుగుల దేవేందర్, పలుస శివ,యాచారం సందీప్ తదితరులు ఉన్నారు.



# కేశంపేటలో అన్నదాతల ఆందోళన

- అధిక ధరలకు పురుగు మందులు విక్రయిస్తున్నారని రోడ్డుపై బైటాయింపు
- శ్రీనివాసస్ నాగలి ఫెస్టిసైడ్, ఫర్టిలైజర్ షాపుపై చర్యలకు డిమాండ్



కేశంపేట, మేజర్న్యూస్ (జులై 18): ప్రభుత్వ నిభంధనలకు విరుద్దంగా జీరో బిల్లులతో అధిక ధరలకు పురుగుల మందులు విక్రయిస్తున్న ఫెస్టిసైడ్ షాపుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అన్నదాతలు రోడ్డుపై బైటాయించి అందోళన చేసిన సంఘటన కేశంపేట మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని శ్రీనివాసస్ నాగలి ఫెస్టిసైడ్, ఫర్టిలైజర్ షాపులో గ్రామానికి చెందిన చిర్ర యాదయ్య మరి కొందరు రైతులు పురుగుల మందులతో పాటు నానో డిఏపిలను కొనుగోలు చేశారు. శ్రీనివాసస్ నాగలి ఫెస్టిసైడ్, ఫర్టిలైజర్ షాపులో లీటర్ నానో డిఏపి 500 రూపాయలకు విక్రయించగా, అదే రైతులు అనుమానంతో మరో షాపులో అదే మందును కొనుగోలు చేయగా అక్కడ 350 రూపాయలకు ఇచ్చారు. శ్రీనివాసస్ నాగలి ఫెస్టిసైడ్, ఫర్టిలైజర్ షాపులో అధిక ధరలకు మందుల విక్రయంపై రైతులు షాపు నిర్వాహకున్ని నిలదీశారు. అతను రైతుల పట్ల దురుసు మాట్లాడి షాపులోంచి వెళ్లిపోండంటూ బూతులు తిట్టాడు. దీంతో అగ్రహానికి గురైన రైతులు షాపుపై చర్యలకు డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైటాయించారు. సంభంధిత అధికారి రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏఓ శిరిష ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వచ్చి నచ్చజెప్పేందుకు ప్రయత్నించగా, రైతులు ససేమిరా అనడంతో షాపు యజమానిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలపగా రైతులు వినకపోవడంతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి రోడ్డుపై అందోళనలు, బైటాయింపులు చేయకూడదని రైతులకు తెలపడంతో అందోళన విరమించిన రైతులు శ్రీనివాసస్ నాగలి ఫెస్టిసైడ్, ఫర్టిలైజర్ షాపు యజమానిపై ఏఓ శిరిషకు, పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## లింకు రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 18) : శంషాబాద్ మండలం పిల్లోనిగూడ నుండి మక్తగూడ, గూడూరు, మల్లాపూర్, నానజిపూర్, అనుసంధానం చేస్తూ 8 కోట్ల 9 లక్షలు నిధులతో లింకు రోడ్డుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ షాద్గనర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నీరాటి తన్వి రాజ్, మండల పార్టీ సీనియర్ నాయకులు కే చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ నాయక్, ఎఫ్ఏసీఎస్ చైర్మన్లు శ్రావణ్ కుమార్ గౌడ్, దవణాకర్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్. శ్రీకాంత్ గౌడ్, గ్రామ సర్పంచ్ కర్రే బుచ్చమ్మ, ఎంపీటీసీలు సరిత రవీందర్, సుష్మ వెంచర్ ఓనర్ రుద్రా శంకర్, గుడాల కృష్ణ గౌడ్, హెూమ్లు నాయక్, కోటేశ్వర్ గౌడ్. కే నరసింహ.జుర్కి రమేష్ పటేల్.పి సుధాకర్. శ్రీధర్ గౌడ్ . కే మహేష్. బి వెంకటేష్ రఘు.రమేష్.శకర్.శీనూ.అజయ్య. కిష్టయ్య.గొపాల్.తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రోనికోటాలలో బోనాల ఉత్సవాలు



చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 18) ःచేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రోనికోటాలలో శుక్రవారం బోనాల పండుగ ఘనంగా జరిగింది. బోనాల సందర్భంగా పోచమ్మ ఆలయంను రంగులతో పాటు విద్యుద్దీపాలతో అలంకరించారు. మహిళలు బోనాలను ముస్తాబు చేసి పోతరాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకలతో ఊరేగింపు చేపట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో, వానాలు బాగా కురువాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## రైతులకు75శాతం రాయితిపై గడ్డి జొన్నలు



మాడ్గుల, మేజర్ న్యూస్ ( జూలై 18): రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులు, పాడిరైతుల ప్రయోజనార్థం 75 శాతం రాయితిపై గడ్డి జొన్నలు పంపిణి చేస్తున్నట్లు మాడ్గుల, ఇర్విన్ పశు వైద్యాధికారి డాక్టర్ శేఖర్ యాదవ్ తెలిపారు. రైతులకు పంపిణి చేయడానికి వీలుగా శుక్రవారం ఒక టన్ను సిఎస్ ఎఫ్ ఐ (24ఎం ఎఫ్ రకం) గడ్డి జొన్నలు మండల కేంద్రానికి వచ్చినట్లు ఆయన వివరించారు. ఈ గడ్డిజొన్నలు కావాల్సిన రైతులు, పాడి రైతులు తమ భూమి పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తో మండల పశువైద్య కేంద్రంలో సంప్రదించాలని డాక్టర్ శేఖర్ యాదవ్ కోరారు. ఈ మేరకు రాయితీపై గడ్డి జొన్నల పంపిణి వివరాలను శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## బాల్యస్నేహితుడి కుటుంబానికి అంగా నిలిచిన మిత్రబృందం



మాడ్గుల, మేజర్ న్యూస్ ( జూలై 18): తమతో కలిసి చదుకొని ఇటివలే ప్రమాదవశాత్తు ఆర్టీసి బస్సు ఢీకొని మృతిచెందిన మాడ్గుల మండల కేంద్రానికి చెందిన దుబ్బ రవికాంత్ కుటుంబానికి మాడ్గుల జడ్.పి.హెచ్.ఎస్ 2011-12 సంవత్సర ఎస్ఎస్ సి బ్యాచ్ కు చెందిన ఆయన బాల్యమిత్రులు అండగా నిలిచి స్నేహం విలువ చాటారు. ఈ మేరకు శుక్రవారం వారు తమ మిత్రుడి నివాసానికి చేరుకొని రవికాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రవికాంత్ కుటుంబీకులను ఓదార్చి స్వచ్చందంగా 90వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా తమ మిత్రుడు అకాలమృతి తీవ్రంగా కలిచివేసిందని, ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా వుంటామని తెలిపారు. రవికాంత్ కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందజేసినవారిలో బాల్యమిత్రులు గౌని వెంకటేష్ గౌడ్, గంగాల మహేష్ , అన్నెపాక రాజేష్ , ఉడుతల రమేష్, చంద్రశేఖర్, శ్రీకాంత్ ఉడుతల భవాని, మౌనిక, సరస్వతి ,నాగరాణి, మనిషా, శంకర్ , కొమ్ము గణేష్, శివ ,సురేష్ , కట్ట చిత్తరంజన్ తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం : రాజు గొల్లూరి



మహేశ్వరం,మేజర్న్యూస్(జూలై18): ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు గొల్లూరి అన్నారు.చిన్నతూఫ్రా గ్రామానికి చెందిన దామర్లపల్లి రాజు అనారోగ్య సమస్యలతో ,ఆర్థిక పరిస్థితి బాగలేక చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు రాజు గొల్లూరిని సంప్రదించగా ఆయన వేంటనే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెఎల్ఆర్ను కలసి సిఎం రిలిఫ్ఫండ్ అప్లయ్ చేయించారు.శుక్రవారం మండంలోని చిన్నతూఫ్రా గ్రామంలో లబ్ధిదారుడికి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. దామర్లపల్లి రాజుకు 45వేల రూపాయాల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్, అశోక్,రమేష్,రవికుమార్,పవన్,రాజు,ఉమేష్ పాల్గొన్నారు.

# నాగారం బోగారంలో హెల్త్ క్యాంప్ విజయవంతం

### 100 రోజుల ప్రణాళికలో భాగంగా
### ఆరోగ్య సదుపాయాలతో స్థానికులకు ఉపశమనం




దంత పరీక్షలు చేస్తున్న వైద్యురాలు



వైద్య సేవలు వినియోగించుకుంటున్న స్థానికులు..

**కీసర, మేజర్ న్యూస్ (జూలై 18):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా, 47వ రోజు నాగారం పురపాలక సంఘ పరిధిలోని బోగారం వార్డు ఆఫీస్‌లో శుక్రవారం ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కాప్రా ఆశోక్ హాస్పిటల్, బోధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శిబిరంలో సానిటేషన్ సిబ్బందితోపాటు 50 మందికి పైగా స్థానికులు చురుకుగా పాల్గొన్నారు. ఈ హెల్త్ క్యాంప్‌లో కంటి, చెవి, దంత పరీక్షలు, ఈసీజీ, బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెజర్, ఫిజియోథెరపీ వంటి సేవలు ఉచితంగా అందించబడ్డాయి. అనుభవజ్ఞులైన వైద్యులు నిర్ధిష్ట పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అక్కడికక్కడే ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరం స్థానిక ప్రజలకు ఆరోగ్యపరంగా ఉపయోగపడటమే కాక, ఆరోగ్యంపై అవగాహన పెంపుదల దిశగా కూడా కీలకంగా నిలిచింది. 100 రోజుల ప్రణాళికకు అనుగుణంగా, నాగారం పరిధిలోని అన్ని వార్డు కార్యాలయాల్లో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ప్రతిరోజూ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్ కుమార్, వార్డు ఆఫీసర్ ధర్మారెడ్డి, ఇతర వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, ఆశోక్ హాస్పిటల్ మరియు బోధి ఇన్‌స్టిట్యూట్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులకు మంచినీటి ట్యాంకు సౌకర్యం ఏర్పాటు అభినందనీయం..

◆ తాండూర్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

◆ తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప




**యాలాల్, మేజర్ న్యూస్ (జూలై 18) :** రసూల్ పూర్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు మంచినీటి ట్యాంకు సౌకర్యం ఏర్పాటు అభినందనీయం అన్నారు. తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప ఆధ్వర్యంలో ఆలయంలో తాండూరు లయన్స్ క్లబ్ తరుపున వాటర్ ట్యాంక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రసూల్ పూర్ దేవాలయానికి ప్రతి శనివారం భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, ఆలయంలో భక్తులకు మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని దేవాలయ సభ్యులు కోరడం జరిగిందని తెలిపారు. వారి విజ్ఞప్తి మేరకు లయన్స్ క్లబ్ తరుపున వాటర్ ట్యాంక్ అందజేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శరణు బసప్ప, కార్యదర్శి నటరాజ్, సీనియర్ లయన్స్ సల్ల దామోదర్, ఓం ప్రకాష్ సోమని బసనప్ప, పసారం బసవరాజు, కటకం వీరేందర్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి మండల జడ్పీటీసి, ఎంపిపి బిఆర్‌యస్ కైవసంఖాయం

### మండల బిఆర్‌యస్ యూత్ ప్రసిడెంట్ మధూకర్



**మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై18)** మర్పల్లి మండల జడ్పీటీసి, ఎంపిపి పదవులు బిఆర్‌యస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని మర్పల్లి మండల బిఆర్‌యస్‌యూత్ అధ్య క్షుడు, మదూకర్ ధీమా వ్యక్తం చేశారు. ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ. గత రెండు పర్యాయాలు రాష్ట్రంలో బిఆర్‌యస్ పార్టీ అధికారంలో ఉండగా స్థానిక ఎన్నికలలో సర్పలంచ్‌ల నపుంచి, ఎంపిపి, జడ్పీటీసి పదవులను బిఆర్‌యస్ బలపర్చిన అభ్యర్థులే అధిక స్థానాలు గెలిచి మండల జడ్పీటీసి, ఎంపిపి పద వులను సైతం బిఆర్‌యస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇక ఈ సారి రాష్ట్ర రాజకీయాలలో కొంత మార్పు చేసుకుని బిఆర్‌యస్ పార్టీ ష్టల ప్రజలు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడంతో రాష్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, వచ్చిన సంవత్సరంలోపే కాంగ్రెస్ పార్టీ పైన ప్రజల వ్యతిరెకత కనబడుతుంది. రైతుబందు, ఋణమాఫి సంక్షేమ పథకాలు సైతం ఒక్కరి వచ్చి ఒకరికి రాకపోవడంతో ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పట్ల వ్యతిరేఖత స్పష్టంగా కనబడుతుంది. ప్రజావ్యతిరే కతను ప్రజలలోకి ముందుగానే తీసుకెళ్ళి బిఆర్‌యస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేపథకాలను ప్రజలకు తన యూత్ కార్యకర్తల చేత చైతన్యం చేస్తూన్నామని. ప్రతి గ్రామంలో బిఆర్‌యస్ పార్టీ యూత్ కార్యకర్తలను చైతన్యం చేసి బిఆర్‌యస్ పార్టీఠిష్టతకు కృషి చేస్తున్నట్లు మదూకర్ తెలిపారు.

# మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సునీత సంపత్‌ను పరామర్శించిన చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి...

### బాలాజీ అస్పత్రికి వెళ్లిన పట్నం మహేందర్ రెడ్డి

**తాండూరు, మేజర్ న్యూస్(జూలై 18):** తాండూరు మాజీ మున్సిపల్ చేర్పర్శన్ సునీత సంపత్ కుమార్‌ను శుక్రవారం నాడు ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. తాండూరు టౌన్‌లోని తమ బాలాజీ అస్పత్రి లో చికిత్స పొందుతున్న సునీతను పరామర్శించారు. రెండు రోజుల క్రితం ఆమె అనారోగ్యంకు గురికావడంతో అస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. అలాగే అదే బాలాజీ అస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కరణం పురుషోత్తం రావు సతీమణి ఐన సంధ్యను కూడా మహేందర్ రెడ్డి పరామర్శిం చారు. పలువురు నేతలతో కలిసి మహేందర్ రెడ్డి అస్పత్రికి వెళ్లారు. ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేం దర్ రెడ్డి వెంట నేతలు పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్ కుమార్, గడ్డల రవి, రాజ్ శేఖర్ తదితరులు ఉన్నారు.



సునీత సంపత్‌ను పరామర్శిస్తున్న పట్నం.

# మాజీ సర్పంచ్‌కు మల్లారెడ్డి నివాళి

### మజీద్‌పూర్‌లో పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మేడ్చల్ ఎమ్మెల్యే



వెంకటస్వామి పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**శామీర్ పేట, మేజర్ న్యూస్, జూలై 18:**
అలియాబాద్ పురపాలక సంఘంలోని మజీద్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ కె. వెంకట స్వామి గురువారం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. విషయం తెలుసుకున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శుక్రవారం మజీద్ పూర్ గ్రామానికి చేరుకొని వెంకట స్వామి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సాంత్వన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “వెంకట స్వామి గ్రామ అభివృద్ధికి నిస్వార్థంగా కృషిచేసిన నాయకుడు. ఆయన మృతి గ్రామానికి తీరని లోటు,” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సరసం మోహన్ రెడ్డి, వంగా వెంకట్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన...

# కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్

### 20 వేలు ఆర్థిక సహాయం అందజేత

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జులై 18):**
మేడ్చల్ జిల్లా, అలియాబాద్ పురపాలక సంఘం మజీద్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ కె. వెంకటస్వామి గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ శుక్రవారం వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల ఖర్చు నిమిత్తం 20వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, ఏం సి డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ మల్లేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# డ్రైనేజీ దుర్వాసనతో మేడ్చల్ ప్రజలకు నరకయాతన

### ప్రజ్ఞా హాస్పిటల్ పక్కన రోడ్డుపై డ్రైనేజీ ప్రవాహం - బాధితుల ఆవేదన



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 18):**
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞా హాస్పిటల్ సమీపంలోని గల్లీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తిరగబడి, మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీనివల్ల పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసన వ్యాపించి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హాస్పిటల్‌కు వచ్చే రోగులు, బంధువులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అలాగే ఆ ప్రాంతంలోని కాలనీల వాసులు కనీసం ఇంటి బయటకు రావడానికే భయపడుతున్నారు. ఆ మార్గంలో నిత్యం వెళ్లే పాదచారులు కూడా నరకయాతన అనుభవిస్తున్నామని వాపోతున్నారు. ఇలాంటి అసహజ పరిస్థితులు నెలకొనడాన్ని చూస్తూ ఊరుకునే విధంగా లేదని, సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు పరిశుభ్రత నిర్వహణ ఉండాలని కోరుతున్నారు.

# గిరిజనులకు అండగా అపర్ణ కన్స్ట్రక్షన్స్ యజమాన్యం




- కొండకల్ తండా అభివృద్ధికి సహకారం
- దీక్షను విరమించిన కొండకల్ తాండ రైతులు
- అపర్ణ కన్స్ట్రక్షన్ యజమాన్యానికి కొండకల్ తాండ రైతుల కృతజ్ఞతలు

శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 18) గత 188 రోజులుగా తమ భూముల సమస్యల కోసం నిరసన దీక్షలు చేస్తున్న కొండకల్ తండా రైతులు తమ రిలే నిరాహార దీక్షలను విరమించారు. శుక్రవారం రోజున ఈ సందర్భంగా కొండకల్ తండా రైతులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా విక్రమ్ రెడ్డి అనే వ్యక్తితో తమకు ఏర్పడిన సమస్యల కారణంగా తాము కోర్టులను, వివిధ రాజ్యాంగబద్ధ సంస్థలను, ప్రభుత్వ శాఖలను, పలు రాజకీయ పార్టీలను ఆశ్రయించామని అన్నారు. ఈ విషయంపై తాము తప్పుడు సమాచారం వల్ల అపర్ణ యజమాన్యంపై ఎన్నోసార్లు ఆరోపణలు చేశామని, వారిపై పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదులు చేశామని తెలిపారు. కానీ అపర్ణ యజమాన్యం తమ తండాను అభివృద్ధి చేయడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. తమ తండాలో పిల్లలు చదువుకోవడానికి తమ గ్రామంలో ఉన్న పాఠశాల మరమ్మతులు, నూతన దేవాలయ నిర్మాణం, త్రీఫేస్ విద్యుత్ సరఫరా, స్మశాన వాటిక, రోడ్లు, డ్వాక్రా భవనం, మంచినీటి ట్యాంకులు, విద్యుత్ దీపాలు నిర్మించడానికి కృషి చేయడం సంతోషకరమని తెలిపారు. తాము ఇప్పుడు ఉంటున్న తాండ నాలుగు ఎకరాలలో ఉందని, దీనికి అపర్ణ యజమాన్యం మరో రెండు ఎకరాలు కలుపుతూ తమ తండాను అభివృద్ధి చేయడం అభినందనీయమని అన్నారు. తమ తాండ సమస్యలను పరిష్కరిస్తున్న అపర్ణ యజమాన్యంతో తాము సానుకూలంగా ఉన్నామని తెలిపారు. గతంలో వారిపై చేసిన ఆరోపణలను విరమించుకుంటున్నామని, వారిపై ఫిర్యాదు చేసిన కేసులను వెనక్కు తీసుకుంటున్నామని తెలిపారు. అపర్ణ యజమాన్యం తమకు తగిన న్యాయం చేసినందుకు కొండకల్ తాండవాసులు, యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ఎప్పుడు అపర్ణ యజమాన్యంపై ఎటువంటి ఆరోపణలు చేయమని, వారితో జరిగిన ఒప్పందంతో సానుకూలంగా ఉంటామని తెలిపారు. తమకు తమ న్యాయం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## బి జె ఎం సి లోని ఇంటి యజమానులు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ క్యాన్ నెంబర్లు తప్పనిసరిగా తీసుకోవాలి : మేనేజర్ శ్రీనివాస్



గండిపేట్ మేజర్ న్యూస్ (జూలై 19) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇంటి యజమానులు క్యాన్ నెంబర్లు తప్పనిసరిగా తీసుకోవాలని హెచ్ఎం డబ్ల్యు ఎస్ కిస్మత్పూర్ సెక్షన్ మేనేజర్ శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ రోజు రోజుకి అభివృద్ధి చెందుతుందని. తమ వద్ద ఉన్న సమాచార ప్రకారం కార్పొరేషన్ లో సుమారుగా 37 వేల పైచిలుకు నివాసాలు ఉంటే క్యాన్ నెంబర్స్ మాత్రం 14000 మాత్రమే ఉన్నాయన్నారు. మంచినీటి సరఫరా లో అంతరాయం కలగడానికి కూడా ఇది ఒక కారణమని స్పష్టం చేశారు. రిజర్వాయర్ల నుండి క్యాన్ నెంబర్స్ అనుగుణంగానే నీటి నీ కార్పొరేషన్ కి అందిస్తారని వెల్లడించారు. వీలైనంత మంచినీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని .దీనిలో భాగంగానే హిమాయత్ సాగర్ జలాశయం నుండి నీటిని తీసుకొని కొన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. గుడిమల్కాపూర్ రిజర్వాయర్ నుండి వచ్చే నీటిని మిగతా ప్రాంతాలకు అందిస్తున్నామని అది కూడా ఇంకా సరిపోవటం లేదని . సామర్థ్యాన్ని పెంచడానికి ఉన్నత అధికారులతో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. ఇంటి యజమానులు తప్పనిసరిగా క్యాన్ నెంబరు తీసుకోవాలని సూచించారు. క్యాన్ నెంబర్ లు తీసుకోవడం వలన మరింత నీటి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని వెల్లడించారు. క్యాన్ నెంబర్ తీసుకోవడం వలన హెచ్ ఎం డబ్ల్యూఎస్ శాఖ అతి తక్కువ రుసుముతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుందని తెలిపారు. దీంతోపాటు సమస్య ఆత్మకమైన కాలనీలలో వాట్సాప్ గ్రూప్ లను సైతం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

## భూమి కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలి : ఏడిఏశోభారాణి



ఆమనగల్లు, మేజర్ న్యూస్, (జూలై 18 ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమము ప్రతిరోజు చేపట్టడం జరుగుతుందని ఆమనగల్లు సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ. ఆమనగల్లు సహా వ్యవసాయ సంచాలకుల పరిధిలోని అన్ని మండలాల్లో, వ్యవసాయ విస్తరణ అధికారులు, డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల వ ం డ లా ల క ు సంబంధించిన అన్ని గ్రామాలలో ఉన్న రైతు వేదికలలో ఫార్మర్ రిజిస్ట్రీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు మీ యొక్క ఆధార్ కార్డు, భూమి పాసుబుక్ ఆధార్ కార్డు లింక్ ఉన్న ఫోన్ నెంబరు తో ఫోన్ తీసుకొని వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గరికి వచ్చి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని ఆమె సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అనుసంధానం చేయడం జరిగిందన్నారు.భూమి కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతుకు ఒక యూనిట్ గుర్తింపు సంఖ్య ఇవ్వబడుతుందని దీని ఆధారంతోనె రాబోవు రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని ఆమె పేర్కొన్నారు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పరిశుభ్రత... ప్రజాఆరోగ్యం గురించి అవగాహన కార్యక్రమం

### వందరోజుల కార్యక్రమంలో వ్యర్థాలపై విభజన




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 18): 47వ రోజునా పరిశుభ్రత ప్రజా ఆరోగ్యం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సంస్థలోని కమిషనర్ సరస్వతి ఆధ్వర్యంలో 47వ రోజు కార్యకలాపాలలో భాగంగా పరిశుభ్రత వ్యర్థాలు విభజన అవగాహన మైకు ప్రకటన ఇంటింటి అవగాహన ప్రచారాలు నిర్వహించారు. అదేవిధంగా కాలర్ ట్యూన్లు ఇంటి స్థాయిలో చెత్తను వేరు చేయడం కంపోస్టు ఉత్పత్తి సైనిక బోర్లు ఏర్పాటు చేయడం పారిశుధ్యం మరియు ప్రజారోగ్యం, అవగాహన ట్రేడ్ లైసెన్స్ లేకుండా నన్ను వారినీ గుర్తించి మిశ్రమ ఆస్తుల ట్రేడ్ లైసెన్స్ తో నివాస ఆస్తుల గుర్తించడం వాణిజ్య వినియోగంలోకి మార్చడం జరుగుతుందన్నారు. ఆ వ్యర్థాలను సేకరించి వారి ప్రొఫైల్ నీటిమట్టాలలో క్లోరినేషన్ పరీక్ష వీధి విక్రయితల సాధారణ ఆసక్తి సమూహాల ఏర్పాటు సేల్స్ సహాయ సమూహాలకు బ్యాంకు లింకేజీ వీధి విక్రత సాధారణ ఆసక్తి సమూహాల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ జిపిఎఫ్ జాన్ కృపాకర్, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ బి. నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు

### ఖిల్లా మైసమ్మ దేవాలయ ఏర్పాట్లను పరిశీలించిన దేవ భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 18):తెలంగాణ బోనాలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు కేటాయించి, ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్, ఖిల్లా మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని, ఆదివారం నిర్వహించే బోనాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బోనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న బోనాలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు కేటాయించిందన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా మంత్రి సీతక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఖిల్లా మైసమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని, అక్కడి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. బోనాల పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తుందని, మన సాంస్కృతిక సాంప్రదాయాలను ఉట్టిపడేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య పూరి పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్సై, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, కిల్ల మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేంద్ర కుమార్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ధనరాజ్ గౌడ్, పెద్దావురా, జంగారెడ్డి, సైదులు, శ్రీశైలం, సందీప్, నబి, సంతోష్, విప్లవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రా నగర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:18): మండల పరిధిలోని ఇంద్రా నగర్ గ్రామములో శుక్రవారం నాడు బోనాల పండుగ ను జరుపుకొన్నారు. గ్రామములోని అన్ని కులాలవారు బోనాల పండుగ ను ఎంతో డోలు సన్నాయి, డప్పుల మోతలతో దద్దరిల్లిన బోనాల పండుగ జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, అక్రమ్, మంగలి శేకర్, వార్కాల శివరాజ్, ఉప్పరి శ్రీనివాస్, ఈ డి గి నర్సింహులు, యాదయ్య, మాజీ సర్పంచ్ రాములు, కుమార్ గౌడ్, హర్జున్ గౌడ్, నారాయణ గౌడ్, నారాయణ, ఎం డి సద్దా ము, నర్సింలు, చిట్యాల రాజు, వెంకటయ్య, నారాయణ గౌడ్, నర్సింలు గౌడ్, యాదయ్య గౌడ్, మైనొద్దిన్, కే. ఆంజనేయులు, రామకోటి శేకర్, ప్రవీణ్, నవీన్, ప్రశాంత్, రాములు, యాదగిరి, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 18) ఃఆషాడమాసం చివరి శుక్రవారం సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కొనగట్టు భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని భక్తులు పలు రకాల కూరగాయలతో అలంకరించారు. శాకంబరీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమించ్చారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో భక్తులు, మహిళలు తదితరులు ఉన్నారు.

# బాస్ పల్లిలో టిబి ముక్త అభియాన్ కార్యక్రమము

**దోమ, మేజర్‌న్యూస్ (జులై 18)**: దోమ మండల పరిధిలోని బాస్ పల్లి సబ్ సెంటర్ , ఊట్ పల్లి,పోతిరెడ్డిపల్లి, బాస్ పల్లితాండలో టిబి ముక్తాభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధ రక్తపోటు హెచ్ ఐవి, ధూమపానము, మధుమేహము, తదుపరి వ్యాధులపై అవగాహన కల్పించినారు. అవసరమైన వారికి సీవై-మందులు టెస్ట్ డోస్ 20 మందికి అందించారు. అలాగే ఎక్రే పరీక్షకు 35 మంది పంపించారు.వైద్య పరీక్షలు అవసరమైన వారికి చేయించరు 15 రోజుల పైబడిన వారికి దగ్గు ఛాతిలో నొప్పి జ్వరము బరువు తగ్గుట ఆయాసము ఉన్నవారు కచ్చితంగా తెమడ పరీక్ష చేయించుకోవాలి అని పౌష్టికాహారం కొరకు ప్రతి టిబి పేషెంటుకు 1000 రూపాయలు ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడును మరియు వీరికి 6 నెలలు మందులు ఉచితంగా అందించబడును అదేవిధంగా హెచ్ఐవితో ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమము 100 రోజులు టిబి అవగాహన క ల్పించడం సర్వే చేయించి 230మందికి పేషెంట్స్ ను గుర్తించడం ఇందులో 35 మంది పేషెంట్లు ఎక్రేకు వికారాబాద్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ కు పంపించడం జరిగింది. వారికి మందులు సరఫరా చేయడము జరుగుతుందని జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, బాస్ పల్లి క్యాంపులకు వచ్చి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో. దోమ డాక్టర్ రజిత, ఏచ్ ఇ ఓ ప్రభు లింగం, ఏం ఎల్ ఏచ్ పి యస్‌లు భార్గవి,శ్రీకాంత్, చందర్, సూపర్వైజర్లు సరస్వతి, గోపాల్,టిబి హెల్త్ విజిటార్ రాజు నాయక్,ఏఎన్ఏం యాదమ్మ, ఆశలు ప్రజలు పాల్గొన్నారు.





# దివ్యాంగులు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి...

**మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్(జూలై 18):** దివ్యాంగు లందరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వ్యాపారాలు చేయాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మేనేజర్ గురు దేవి అన్నారు. గురు వారం మోమిన్ పేట్ ఐకెపి స్త్రీ శక్తి భవన్ లో డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ అధ్వర్యంలో దివ్యాంగులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలోని చిన్న, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైన దివ్యాంగులను గుర్తించి, వారికి వారి ప్రతిభకు తగ్గట్టుగా వారు చేస్తున్న వ్యాపారాలను బలోపేతం చేస్తూ మెరుగైన జీవనోపాధిని పొందడానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అర్హులైన దివ్యాంగులకు వారి వ్యాపారాలకు అవసరమయ్యే వస్తువులను ఇప్పించ నున్నట్లు తెలిపారు. మోమిన్ పెట్ మండలములో 25 మందికి ఇచ్చారు. ప్రతి నిరుపేద దివ్యాంగుల్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రామేశ్వర్, లబ్దిదారులు అయ్యుబ్ ఖాన్, మంజుల, చిరంజీవి, అప్పన బేగం, రషీద్, సువర్ణ, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# దళితుల్ని భయబ్రాంతులకు గురిచేస్తూ, చంపడానికి ప్రయత్నిస్తున్న పెండ్యాల వెంకటరామిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి...

## కేవీపీస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య





**యాలాల మేజర్ న్యూస్:(జూలై 18)** మండల తహసిల్దార్ కార్యాలయం ముందు (కేవీపీఎస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఈ యాలాల ఎమ్మార్వో వెంకటస్వామికి వినతిపత్రం ఇచ్చారు,ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,మాట్లాడుతూ.. జుంటిపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల వెంకటరామిరెడ్డి కులం పేరుతో దూషించి బెదిరించినందుకు ఆయనపై ఫిర్యాదు చేయగా యాలాల్ పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు.కారుతో గుద్ది చంపుతా నని,బెదిరింపులకు పాల్పడుతున్న, పెండ్యాల వెంకటరామిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, తాండూర్ డిఎస్పిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని (కెవిపిఎస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో వికారాబా ద్ జిల్లా ఎస్పీ కార్యాలయం ముట్టడిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో నెత్తి వెంకటప్ప,నెత్తి పకిరప్ప,నెత్తి నర్సింలు,బల్ల పకీరప్ప,బుడేం అంజిలప్ప,గౌరీ చిన్న హనుమంతు,బొంతు లక్ష్మప్ప,గాంరేపు ఆనందం,బల్ల రాములు,డప్పు పకిరప్ప, బల్ల శంకర్ కర్ని రాజు,బుడేం మోగలప్ప,కర్నె కృష్ణ,సిరిమన్ గారి. వెంకటప్ప, బొంతల వెంకటప్ప,కొనింటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వెళ్లి రీవెరిఫికేషన్ చేసిన అధికారులు...



**యాలాల్, మేజర్ న్యూస్:జూలై 18):** మండల కేంద్రంలో శుక్రవారం గోవిందరావుపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వెళ్లి వెరిఫికేషన్ చేసిన యాలాల్ ప్రత్యేక ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి శ్వేతరాణి,యాలాల్ గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆనందరావు, వికారాబాద్ జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ,గ్రామకమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య,సహాయ కార్యదర్శి గొల్లచందు, నర్సిములు, ఉమేష్,బాగాని రాజు,లాలు, లక్ష్మప్ప,బుడ్డప్ప గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోశమ్మ తల్లి బోనాల పండుగ



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 18):** కుల్కచర్ల మండల పరిధిలో కుల్కచర్ల, అంతారం, తీర్మలాపూర్, పిరంపల్లి, ఘనపూర్ తదితర గ్రామాలలో పోశమ్మ తల్లి బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలను ఊరేగించి, అమ్మవారికి సమర్పించారు.

బోనాల సందర్భంగా, సాంప్రదాయ నృత్యాలు, ఆటపాటలతో వాతావరణం ఉత్సాహంగా మారింది. భక్తులు పోశమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పండుగను పురస్కరించుకొనీ గ్రామాలు మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది.

# ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన



**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 18):** కొడంగల్ పట్టణంలోని శ్రీ గాయత్రి పాఠశాలలో శుక్రవారం ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 9, 10వ తరగతి విద్యార్థులకు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కోసం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాధారణ ఎన్నికల మాదిరిగా బ్యాలెట్‌లు, బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసి నిర్వహించారు. 1 నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకు అందరికీ ఓటు ఏ విధంగా వేయాలో, నచ్చిన అభ్యర్థిని ఏ విధంగా ఎన్నుకోవాలో వివరించారు. భద్రత, పోలింగ్ ఏజెంట్‌లుగా విద్యార్థులు వ్యవహరించగా ఎన్నికల సిబ్బందిగా ఉపాధ్యా యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాము మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలపై విద్యార్థులకు అవగాహనతో విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇస్మాయిల్, సమీనా, సరిత, ఉష, మహేశ్వరి, స్రవంతి, సరిత, శకుంతల, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# చీర్యాల కాలనీల్లో మొబైల్ టవర్ ఏర్పాటుపై... వ్యతిరేక నిరసన

## జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఎంపీ ఈటల రాజేందర్‌కు స్థానికుల వినతి



చీర్యాలలో మొబైల్ టవర్ ఏర్పాటుపై కలెక్టరేట్ వద్ద నిరసన,వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు..

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 18):** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చీర్యాల వార్డులో మొబైల్ టవర్ నిర్మాణానికి వ్యతిరేకంగా స్థానికులు కలెక్టరేట్ వద్ద శుక్రవారం ఉదయం నిరసన చేపట్టారు. సాయి కాలనీ, ఈడెన్ గార్డెన్, సాయి నగర్ (స్వరూప్ నగర్) ప్రాంతాల వాసులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు చేరుకుని తమ ఆందోళన వ్యక్తం చేశారు.నివాస ప్రాంతాల్లో టవర్ నిర్మాణం వల్ల ప్రజల ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలు చూపే అవకాశం ఉందని, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు నివసించే సున్నిత ప్రాంతాల్లో ఈ తరహా నిర్మాణాలు అనవసరమని వారు అభిప్రాయ పడ్డారు. ఇప్పటికే హైకోర్టు పలుమార్లు నివాస ప్రాంతాల్లో టవర్ల నిర్మాణాలను నిలిపివేయాలని స్పష్టం చేసిన నేపథ్యంలో, తమ కాలనీల్లో జరుగుతున్న ఈ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌లకు వినతిపత్రాలు అందజేశారు. కలెక్టర్ సమస్యపై స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఎంపీ ఈటల రాజేందర్ కూడా సంబంధిత అధికారులకు సూచనలు ఇస్తామన్నారు. నిరసన కార్యక్రమంలో సాయి కాలనీ అధ్యక్షుడు యాసిన్ షరీఫ్, ఈడెన్ గార్డెన్ అధ్యక్షుడు ఆర్.



కలెక్టర్‌కు వినతి...పత్రం

బాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం. లజరస్, ప్రధాన కార్యదర్శి జి. మనోహర్, సహ కార్యదర్శి టి. పార్ధ సారథి, ఖజాంచి డి. శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు కె. రమేష్, ఆర్. సతీష్, ఈడెన్ గార్డెన్ నుండి ఉపాధ్యక్షుడు పి. జాని రెడ్డి, ఖజాంచి ఆర్. కమల్ కిషోర్, కార్యదర్శి వి. రామలింగేశ్వరరావు, సహ కార్యదర్శి ఎ. శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు ఎ. రామిరెడ్డి (చైర్మన్), డి. కృష్ణం రాజు తదితరులు



ఎంపీ ఈటలకు వినతిపత్రం...

పాల్గొన్నారు.చీర్యాల గ్రామ ప్రముఖులు కోలా నాగయ్య, కోలా బాల్ రాజు, చెర్లపల్లి బలవంత్ రెడ్డి కూడా మద్దతుగా హాజరయ్యారు. మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ ఆరోగ్య భద్రత కోసం టవర్ నిర్మాణాన్ని ఆపాలని ఒక గొంతుగా డిమాండ్ చేశారు.

# మూడు నెలల జీతాలు బకాయి బిల్లుల చెల్లింపుపై ధర్నా

- మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన
- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసు వద్ద నిరసన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 18):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు గత మూడు నెలలుగా జీతాలు మరియు పెట్టుబడి బిల్లులు అందక ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ మిడ్ డే మీల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్య ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ, “పిల్లలకు అన్నం పెట్టాలంటే ముందుగా ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలి. గుడ్లు, గ్యాస్ వంటి వాటికి కార్మికులు అప్పులు చేసి భారం మోయుతున్నారు” అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై విరుచుకుపడుతూ మూడు నెలల జీతాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

**ఎన్నికల హామీలు కేవలం మాటలకేనా?**

ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.18,000 జీతం ఇస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. వంట గదులు, గిన్నెలు, ఉచిత గ్యాస్ సరఫరాతోపాటు ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ వంటి మౌలిక భద్రతలు కల్పించాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్, మధ్యాహ్న భోజన జిల్లా నాయకురాలు పద్మ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నేతలు హెచ్చరించారు.






డీఈవో విజయ కుమారి వినతిపత్రం సమర్పిస్తున్న సీఐటీయూ నేతలు

# యావత్ తెలంగాణ ప్రజలన్నీ చల్లంగా చూడమ్మ తల్లి...

- పోతురాజుల వీరంగం, శివసత్తుల ఆటపాటలు
- కట్ట మైసమ్మ అమ్మవారికి బోనం

**సమర్పించిన శాసన సభ్యురాలి కుటుంబం**

**బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 18):** అమ్మలగన్న అమ్మవారు తెలంగాణ ప్రజలని చల్లంగా చూడమ్మా తల్లి అని నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి వేడుకున్నారు. ఆషాడం మాసం పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ లో బోనాల ఉత్సవాలు నిర్వహించబడుతున్నాయని ఇది తనకు చాలా ఆనందంగా ఉందని, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయుడు కౌశిరెడ్డి చేతుల మీదుగా బోనం సమర్పించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి జిల్లెల్ గూడ కట్టమైసమ్మ ఆలయం వరకు అశేష భక్తజన సందోహం మధ్య ఊరేగింపు జరిగింది. పోతురాజుల వీరంగం శివసత్తుల ఆటపాటలు భాజ భజంత్రీలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నియోజకవర్గ నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఆర్కే పురం అధ్యక్షులు నగేష్, సరూర్నగర్ లోకసాని కొండల్ రెడ్డి, అంకిరెడ్డి, జెల్పల్లి మున్సిపాలిటీ సూరెడ్డి కృష్ణారెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య, మహేశ్వరం మండల అధ్యక్షులు రాజు నాయక్, కందుకూరు మండల అధ్యక్షులు మన్నే జయేంద్ర ఎంందిరాజ్, లక్ష్మీనరసింహారెడ్డి, అరవింద్ శర్మ, సామ మహేందర్ రెడ్డి, అంజయ్య గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు సబితా ఇంద్రారెడ్డి అభిమానులు మహిళా నాయకులు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.





# మేడిపల్లిలో బోనాలకు సర్వం సిద్ధం...



**మేడిపల్లి మేజర్ న్యూస్ జూలై 18:** పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని 25వ డివిజన్ క్రాంతి కాలనీ పోచమ్మ దేవాలయం నందు ఆదివారం జరిగే బోనాల పండుగ జాతరకు గుడికి కావల్సిన పెయింటింగ్. కలర్స్. పూల అలంకరణ, రంగులు, విద్యుత్ దీపాలు, నీరు వంటి సౌకర్యాలను భక్తుల సౌలభ్యం కోసం సొంత నిధులను వెచ్చించినట్లు మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి తెలిపారు.జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. మున్సిపల్ కమిషనర్ సహకారంతో గుడి ఆవరణలో పారిశుధ్యపనులు, బ్లీచింగ్,సానిటేషన్, విధ్యుత్ దీపాలు గుడికి వచ్చేభక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులంలో బోనాల ఉత్సవాలు



బోనాలతో అమ్మవారి సన్నిదికి వెలుతున్న విద్యార్థినులు, అద్యాపకురాళ్ళు

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 18):** షాద్‌నగర్ పట్టణంలోని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఆషాడమాస బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలు ఆద్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవంలో విద్యార్థినులు, అద్యాపకురాళ్లు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఇందులో బాగంగా భక్తి, శ్రద్దలతో బోనాలను తలపై పెట్టుకుని అమ్మవారికి నైవేద్యం అందించారు. ఈ సందర్బంగా కళాశాల విద్యార్థినిలకు బోనాల పండుగ విశిష్టత, చరిత్రను అధ్యాపకులు వివరించారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాం... చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...



**శంకర్పల్లి, మేజర్ న్యూస్ (జూలై 18):** గ్రామాలను అభివృద్ధి చేయడానికి తాను నిరంతరం కృషి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం రోజున శంకరపల్లి మండలంలోని ఎలివర్తి గ్రామంలో రూపాయలు 41,60,000 ల నిధులతో వేస్తున్న నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లు రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని, పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ, నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ విక్రం రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, విట్టలయ్య, వెంకటేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 18 ):** అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కొడంగల్ మండలంలో కొత్తగా మంజూరైన 462 రేషన్ కార్డులను శుక్రవారం స్థానిక కడా కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సుదర్శన్, పీఏసీఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కటకం శివకుమార్‌గుప్త, అంబయ్యగౌడ్ లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమానికి హాజరైన రాజేశ్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూర్ చేస్తుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్.ప్రశాంత్, నయీమ్, శంకర్ నాయక్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులందరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

## డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మేనేజర్ గురు దేవి





ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎచ్ఎండిఏ అధికారులు

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 18):** దివ్యాంగులందరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వ్యాపారాలు చేయాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మేనేజర్ గురు దేవి అన్నారు. గురు వారం మోమిన్ పేట్ ఐకెపి శక్తీ భవన్ లో డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ అధ్వర్యంలో దివ్యాంగులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలోని చిన్న, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైన దివ్యాంగులను గుర్తించి, వారికి వారి ప్రతిభకు తగ్గట్టుగా వారు చేస్తున్న వ్యాపారాలను బలోపేతం చేస్తూ మెరుగైన జీవనోపాధిని పొందడానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అర్హులైన దివ్యాంగులకు వారి వ్యాపారాలకు అవసరమయ్యే వస్తువులను ఇప్పించ నున్నట్లు తెలిపారు. మోమిన్ పెట్ మండలములో 25 మందికి ఇచ్చారు. ప్రతి నిరుపేద దివ్యాంగుల్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రామేశ్వర్, లబ్దిదారులు అయ్యుబ్ ఖాన్, మంజుల, చిరంజీవి, అప్పన బేగం, రషీద్, సువర్ణ, అనిల్ కుమార్, పాల్గొన్నారు.

# 2378 మహిళా సంఘాలకు రూ.2.29కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళల సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 18). రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి హామిని దశలవారీగా నెరవేరుస్తుందని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహా అన్నారు మహిళా సంఘాల ఆర్థికా భివృద్ధికి ప్రభుత్వం బాటలు వేస్తుందని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం మార్కెట్ యాడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆమనగల్లు , కడ్తాల్, మాడుగుల ,తలకొండపల్లి మండలాల పరిధిలోని 2378 మహిళా సంఘాలకు రూ. 2,29,62,948 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఆమనగల్లు మండలంలో 285 సంఘాలకు రూ. 29,41,073, తలకొండపల్లి మండలంలో 723 సంఘాలకు రూ. 76,06,043, కడ్తాల మండలంలో 554 సంఘాలకు రూ. 48,59,621 , మాడుగుల మండలంలో 816 సంఘాలకు రూ. 76,56,211 లక్షలు మంజూరైనట్లు ఆమె వెల్లడించారు. శనివారం పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్ లో నాలుగు మండలాల మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గీత నర్సింహ పేర్కొన్నారు. కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా అధికారులు హాజరవుతున్నట్లు ఆమె వివరించారు. ఆమనగల్లు, మాడుగుల ,తలకొండపల్లి కడ్తాల్, మండలాల కు చెందిన మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, అధికారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకుఅనుగుణంగా మహిళల సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిచ్చి,మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని గీతా పేర్కొన్నారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా రాణించాలని కోరారు ప్రజల ఆకాంక్షల కనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జగన్, మానయ్య, బిచ్యా నాయక్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్



వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ జోన్‌లలో సిపి ఆధ్వర్యంలో నాకా బంది

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : సీపీ రాచకొండ సుధీర్ బాబు ఆదేశానుసారం, రాచకొండలోని జోన్‌లలో గల 42 ప్రాంతాల్లో శుక్రవారం నాకాబంధి నిర్వహించబడింది. ఈ నాకబంధి కార్యక్రమం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సమర్థవంతంగా చేపట్టబడింది. వర్షం ప్రభావం లేని ప్రాంతాలను ఎంచుకొని నాకా బందీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నిషేధిత వస్తువులు, అక్రమ మారణాయుధాలు, ఇల్లీగల్ వెహికల్స్ తరలింపును అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు నిర్వహించబడ్డాయి. ప్రజల సహకారంతో ఈ నాకబంధి శాంతియుతంగా కొనసాగింది. భద్రతకు సంబంధించి అవసరమైతే రాబోయే రోజులలో ఇలాంటి తనిఖీలు మరింత కట్టుదిట్టంగా కొనసాగిస్తామని రాచకొండ పోలీస్ అధికారులు తెలిపారు.

## అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి : డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా, కరువు కాటకాలు లేకుండా, నీటి ఎద్దడి లేకుండా సుఖ శాంతులతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బోనాలు పండుగను పురస్కరించుకుని అమ్మవారిని ప్రతి రోజు వివిధ అలంకరణలో భాగంగా గాజుల అలంకరణలో ఉన్న అమ్మవారిని రవిశేఖర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, భరత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఆకుల భూలక్ష్మి దేవి, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శివసాగర్ అభివృద్ధికి శ్రీకారం...

## శివారెడ్డిపేట్ చెరువును పరిశీలించిన ఎచ్ఎండిఏ డైరెక్టర్ ప్రసాద్



శివసాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎచ్ఎండిఏ అధికారులు.

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 18):** వికారాబాద్‌మున్సిపల్ పరిధిలోని శివసాగర్ అభివృద్ధికి అడుగులు పడుతున్నట్లు తెలుస్తుంది. శుక్రవారం వికారాబాద్‌కు ఎచ్ఎండిఏ డైరెక్టర్ ప్రసాద్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్ తో కలిసి పలు ప్రాంతాలను సందర్శించారు. అందులో ప్రధానంగా శివసాగర్ ప్రాజెక్టును అభివృద్ధి చేసేందుకు పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాజాగా వికారాబాద్ ఎచ్ఎండిఏ పరిధిలోకి వెళ్లిన నేపథ్యంలో ఎచ్ఎండిఏ నిధులతో శివసాగర్ ప్రాజెక్టును అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని కార్తికేయనగర్, శ్రీ వెంకటసాయి కాలనీలలోని గల పార్కులను కూడా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఓ వేణుగోపాల్, ఇన్విరాల్‌మెంటల్ ఇంజనీరు శ్రీనివాస్, ఎస్ఐ ఏసుదాసు తదితరలు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన
# చెత్త తగలబెట్టిన జరిమానా...
## కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి



**శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై18):** తూముకుంట పురపాలక సంఘం పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన చెత్త తగలబెట్టిన జరిమానా విధించబడుతుందని కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలను బేఖాతర చేసి బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన చెత్త తగలబెట్టిన, వాణిజ్య సముదాయాల ముందు చిత్త వేసిన చెత్త తగలబెట్టిన మున్సిపల్ చట్టం ప్రకారము జరిమానా విధించబడుతుందని అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం పరిధిలోని 16 వార్డు దేవరయంజాల్(ఎలిగల గూడ) లో బహిరంగ ప్రదేశంలో చెత్త తగలబెట్టిన వారికి రూ. 2500 జరిమానా విధించిన మున్సిపల్ సిబ్బంది. ఈ కార్యక్రమం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# భూకబ్జాలకు అంతం లేదా...?

▶▶ మూడు ఎకరాలు మాయం (సర్వేనెంబర్ 111-122) ▶▶ ఎంతమందికి ఫిర్యాదులు ఇచ్చినా... ప్రయోజనం కనబడుటలేదు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 18): బడంగ్ పేట్ లో దాదాపు 200 కోట్ల ప్రాపర్టీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూకబ్జాల కు అంతం లేదు అని బిజెపి అధికార ప్రతినిధి మద్ధి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూ కబ్జాలకు అంతులేకుండా పోతుందని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి మధ్య రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. తన భార్య మద్ధి సబితా రాజశేఖర్ రెడ్డి గత ఐదు రోజుల నుంచి మామిడిపల్లి లోని ప్రేస్టేజీ కంపెనీ వైష్ణవ గ్రూప్స్ వారు మామిడిపల్లిలో ఒక భూమి మాయం అయింది అన్నారు. సర్వే నెంబర్లు 111- 112 కుంట మొత్తం ప్లాటింగు చేయడం జరిగిందన్నారు. సర్వేనెంబర్ 141 ప్రభుత్వం దాదాపు రెండు ఎకరాల ల్యాండ్ కబ్జా చేసి ప్లాటింగు చేశారన్నారు. నల్ల వాగు కూడా ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి కొత్తచెరువు మద్రివానికుంట నుండి జలపల్లి చెరువుకు పోయే వాటర్ వాగు ఇప్పుడు నామరూపాలు లేకుండా పోయినాయి. సర్వే నెంబర్ 32 హనుమాన్ దేవాలయం భూమి కబ్జా చేసి వెంచర్ కు రోడ్డు వేయడం జరిగిందినీ తెలిపారు. 32వ సర్వేనెంబర్ 1.20 భూమి రికార్డులు గవర్నమెంట్ ల్యాండ్ అని చూపిస్తుంది. 2013 సం..లో రిజిస్ట్రేషన్ ఒక వ్యక్తి మీద చేయడం జరిగింది ఇది దేవాలయ భూమి అని తెలిపారు. అదేవిధంగా సర్వేనెంబర్ 10 మామిడిపల్లి వైష్ణవి గ్రూప్ కబ్జా, దాదాపు 200 కోట్ల ప్రాపర్టీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేశారని, కంప్లీట్ ఇస్తే ఏ ఉన్నతాధికారి ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. అదేవిధంగా కబ్జాదారులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ విషయం ఒక్కొక్క అధికారికి నాలుగైదు సార్లు కంప్లైంట్ చేసిన ఎన్నిసార్లు చెప్పినా కూడా వాళ్ళు సహకరించడం లేదు అన్నారు. కనీసం అధికారులకు మూడు నుంచి నాలుగు సార్లు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కనీసం నోటీసు కూడా ఇచ్చి కేసులు కూడా పెట్టిన పరిస్థితి రెవెన్యూ ఆఫీసర్ ఎటువంటి యాక్షన్ తీసుకోవడం లేదనీ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా నాకు ప్రాణహాని ఉందని తెలంగాణ డిసిపికి రాచకొండ కమిషనర్ కీ ఏసిపి కీ కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. పోలీసులతోపాటు ఇతర విభాగాల అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నానని మీరు పేట కార్పోరేటరు భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి మద్ధి సబితా రాజశేఖర్ రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేశారు.

## అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో అధికారుల వెనుకడుగు ?



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 18) : ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు తమ విధి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహిస్తారు.కానీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు న్యూ కమ్మగూడ, సెయింట్ పాల్స్ స్కూల్ సమీపంలో ప్రజలు రాకపోకలు కొనసాగించే రహదారి పై ప్రభుత్వ స్థలంలో ఓ అపార్ట్మెంట్ యాజమాన్యం అక్రమంగా బోరుబావి తవ్వకాలు జరిపి సుమారు మూడు నెలలు కావస్తున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.స్థానికుల ఫిర్యాదు మేరకు విషయం తెలుసుకున్న మున్సిపల్, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని బోరు బావి తవ్వకాలను నిలిపివేశారు. అనంతరం చర్యల్లో భాగంగా బోరు బండ్లను సీజ్ చేయడానికి వచ్చిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెనుతిరిగిపోవడంలో అంతర్యం ఏమిటని, పనులను ఆపినట్లే ఆపి లోలోపల చేతివాటలు జరపడంతోనే అక్రమార్కులకు అధికారులు వత్తాసు పలుకతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు సంఘటన స్థలానికి వచ్చి హడావిడి చేయడమే తప్ప... కొందరు వ్యక్తుల ఒత్తిడులకు తలొగ్గి వెనుతిరుగుతున్నారు.చిన్న చితక వాటిపై చర్యలు తీసుకునే అధికారులు.. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రజా ప్రయోజనార్థం కోసం ఉన్న రహదారిలో వేసిన బోర్ తవ్వకాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.కొందరు వ్యక్తులు భారీ అపార్ట్మెంట్లు నిర్మించి లక్షలు సొమ్ము చేసుకుంటూ అక్రమ బోరు తవ్వకాలను ఎన్నో చేపడుతున్నారు.ఇలాంటి అక్రమాలు అటు రెవెన్యూ ఇటు మున్సిపల్ అధికారుల కళ్ళకు కనపడిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజలు రాకపోకలు సాగించే దారిలో బోర్ బావిని ఎలా వేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమాలపై రెవెన్యూ, మున్సివల్ అధికారులకు ఫిర్యాదులు అందిన వాటిపై ఎలాంటి తీసుకోకపోవడంతోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి అక్రమ బోర్ బావి తవ్వకదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని బోరు పైపులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.







మున్సిపల్ కమీషనర్ :కె.అమరేందర్ రెడ్డి
స్థానికంగా ఉండే కాలనీ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి రాతపూర్వకంగా ఫిర్యాదులు చేస్తేనే ఇలాంటి అక్రమాలపై చర్యలు తీసుకుంటాం.

## ప్రభుత్వ పాఠశాలను ఆధునిక పరిశోధన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి

**రాగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఎం శ్రీ అవగాహన సదస్సు ప్రారంభించిన ఎంఈఓ జగదీశ్వర్**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 18) : ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక పరిశోధన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అసిస్టెంట్ సెక్టోరియల్ ఆఫీసర్ నరేందర్ అన్నారు.శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకంలో భాగంగా అటల్ టింకరింగ్ ల్యాబ్ పై పి ఎం శ్రీ స్కూల్స్ టీచర్లకు రెండు రోజుల అవగాహన సదస్సును అబ్దుల్లాపూర్మెట్ మండలం ఎంఈఓ జగదీశ్వర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ జిల్లాలోని 10 పాఠశాలల నుంచి ఒక్కో పాఠశాలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు ఈ శిక్షణ సదస్సులో పాల్గొన్నారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి విద్యార్థికి ఆధునిక విద్య అవసరమన్నారు.ఈ ఆధునిక విద్యతో విద్యార్థులు భవిష్యత్తులో సాంకేతికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతారన్నారు.పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలలో టీవీ, కంప్యూటర్, ల్యాబ్ కు సంబంధించిన పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, ఆర్ పీ లు సతీష్, ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును పరిశీలించిన ఏడిఏ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జూలై 18) మునిసిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను ఏడిఏ శోభారాణి శుక్రవారం ఏవో శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు విధిగా ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు, రైతులు నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా భూమి కలిగి ఉన్న ప్రతి రైతు నమోదు చేసుకొని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలకు అర్హులు కావాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో విస్తరణ అధికారిని గాయత్రి, రైతులు గ్రామస్తులు తదితరులున్నారు.

## ఐదో డివిజన్లో నూతన కార్యవర్గం ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 18): కార్పొరేషన్ ఐదో డివిజన్లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్లో నూతనంగా ఎన్నికైన కాలనీ కార్యవర్గం మాజీ మేయర్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతా నరసింహారెడ్డి ఏఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కాలనీలో జరిగే బోనాల పండుగకి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, కార్యదర్శి శంకర్ నాయక్, యువజన సంఘం అధ్యక్షులు వినోద్ నాయక్, విసిపి రెడ్డి, కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ స్కూల్లో క్యాబినెట్ ఇన్స్టాలేషన్ వేడుకలు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 18):ఐఐటి ఒలంపియాడ్ మీర్ పేట్ నారాయణ స్కూల్ లో శుక్రవారం క్యాబినెట్ ఇన్స్టాలేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ స్కూల్ జి ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు, హై స్కూల్ ఆర్ అండ్ డి శివరంజని ఆధ్వర్యంలో ప్రారంభించగా, ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ కమాండెంట్ (సిఆర్ పిఎఫ్) రాజశేఖర్ పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా, వారిని ప్రోత్సహిస్తూ తీర్చిదిద్దాలన్నారు. నాయకులుగా గెలిచిన హెడ్ బాయ్ (మణికంఠ), హెడ్ గర్ల్ (కీర్తన శ్రీ), డిప్యూటీ హెడ్ బాయ్ (త్రీజల్), డిప్యూటీ హెడ్ గర్ల్ (అద్వితీ రెడ్డి), జూనియర్ హెడ్ గర్ల్ (విజ్ఞక), జూనియర్ హెడ్ బాయ్ (దినేష్) లను అభినందించి, బ్యాడ్జీలను అందజేశారు. అనంతరం ప్రిన్సిపల్ బాబ్జి మాట్లాడుతూ. విద్యార్థులలో బాధ్యత, నిబద్ధత, భావనను పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో విద్యార్థులు నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్, ఈ కిడ్స్ ఆర్ అండ్ డి ప్రియాంక, రీజినల్ సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ ధరణి, అనూష రెడ్డి, ఏడి రాజేందర్, ఏవో మాధవి, సాఫ్ట్ స్కిల్స్ శిక్షకురాలు సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 18) :ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎన్కేపల్లి మాజీ ఎంపిటీసీ వనం మాధవిలక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఎన్కేపల్లి మాజీ ఎంపిటీసీ వనం మాధవిలక్ష్మీకాంత్‌రెడ్డి దంపతులు రూ.2లక్షలు విరాళం అందజేశారు.

**-ఎన్కేపల్లి మాజీ ఎంపిటీసీ మాధవిలక్ష్మీకాంత్‌రెడ్డి**

**-ఆంజనేయ స్వామి నిర్మాణానికి రూ.2లక్షల విరాళం**

ఈసందర్భంగా మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరికి దైవభక్తి ఉండాలని సూచించారు. దేవరంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణంలో తనవంతు భాగస్వామ్యం అందించడం పూర్వజన్మసుకృతమని, చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మనం చేపట్టే ప్రతి పనిలో హనుమాన్ నామస్మరిస్తే ఆ పని విజయవంతం అవుతుందన్నారు. ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఆధ్యాత్మికచింతన అలవర్చుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు నరహరిరెడ్డి, మాణిక్యరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, నాయకులు ఏ.రవీందర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, మల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, రాజు, నరేందర్‌రెడ్డి, మహేందర్, గోవర్ధన్‌రెడ్డి, ముకుందర్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి, ఆనంద్‌చారి, అనంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, గ్రామస్థులు, యువకులు తదితరులు ఉన్నారు.

# లింగంధన పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూలై 18): కేశంపేట మండలం లింగంధనలో నూతనంగా నిర్మించతలపెట్టిన పోచమ్మ గుడి నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్ ఎదుమ రాంరెడ్డి శుక్రవారం 1,02,116 రూపాయలు విరాళం అందజేశారు. సహాయం కోరిన వెంటనే విరాళం అందజేయడం పట్ల గ్రామస్తులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడయ్య, రామస్వామి, పెద్ద కృష్ణయ్య, జంగయ్య, కృష్ణ, సురేందర్, భాస్కర్, బాలస్వామి, ఇస్తారి, బాలయ్య, చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో భారీ వర్షం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 18) :చేవెళ్లలో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. నెలరోజులుగా వర్షాలు కురవకపోవడంతో రైతులు నాటిన మొక్కలు వడిపోతుండడంతో దిగులు చెందారు. భారీ వర్షం కురవడంతో పంటలకు ప్రాణం వచ్చిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా భారీ వర్షం కురవడంతో కుమ్మెర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నీటి కుంటలు మారింది. ప్రధానోపాధ్యాయులు బాలరామ్, ఉపాధ్యాయులు నాగజ్యోతి, ప్రసన్న, చంద్రశేఖర్‌లు వర్షం పడుతున్న సమయంలో పాఠశాలలోనే ఉండి కూడా విద్యార్థులను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు వర్షానికి తడిసిముద్దాయ్యారు. చేవెళ్ల ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలోకి వర్షాపు నీరు చేరి గుండంను తలపించింది. వసతి గృహంలోకి వెళ్లేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవల వేసిన రోడ్డు ఎత్తుగా ఉండడంతోనే బస్టాండ్ నుంచి వచ్చే వర్షపు నీరంతా హాస్టల్‌లోకి చేరిందని విద్యార్థులు వాపోయారు. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మరోమారు ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

## వందరోజుల ప్రణాళికలో భాగంగా హెల్త్ క్యాంప్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూలై 18) :వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ వార్డు కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిశుభ్రతకు బలమైన ఆధారస్తంభంగా నిలుస్తూ,నిత్యం సముదాయ శుభ్రత కోసం శ్రమిస్తున్న సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ హెల్త్ క్యాంప్ లో సిబ్బందికి కంటి పరీక్షలు, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్, బీపీ, షుగర్, గైనకాలజీకి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు.పరీక్షల అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై నివేదికలు ఇవ్వడమే కాకుండా అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు శిరీష, శృతి, తేజశ్రీ, రాఘవేందర్, ఆర్వో శ్రీనివాసులు ,శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్, వార్డ్ అధికారులు రాకేష్, శేఖర్, రాణి, బిల్ కలెక్టర్ లు అర్చన, మల్లేష్, నాగరాజు, జవాన్లు సుధాకర్, నాగేశ్, మురళి, అర్జున్, పాండు పాల్గొన్నారు.

## కామ్రేడ్ విజయలక్ష్మీ అలియాస్ భూమిక రచనలపై పుస్తకావిష్కరణ



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూలై 18): ఆపరేషన్ కగార్‌లో భాగంగా చత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన కేశంపేట మండలం వేములనర్వ చెందిన మావోయిస్టు విజయలక్ష్మీ అలియాస్ భూమిక రచనలతో కూడిన 'ప్రజలదే విజయం' అనే పుస్తకాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అమరుల బంధుమిత్రుల సంఘం(ఏబిఎంఎస్) అధ్వర్యంలో విడుదల చేశారు. 'ప్రజలదే విజయం' కామ్రేడ్ విజయలక్ష్మీ అలియాస్ భూమిక కథలు అనే ఉపశీర్షికతో కూడిన పుస్తకావిష్కరణ అనంతరం తెలంగాణ ఉద్యమంలో విజయలక్ష్మీ పోషించిన పాత్రపై అమరుల బంధుమిత్రుల సంఘం(ఏబిఎంఎస్) పుస్తకం రాసినట్టు ఆమె బంధువులు తెలిపారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ జ్ఞాపకార్థం బంధువులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మీ తండ్రి సాయిలు గౌడ్, బంధువులు ప్రేమ్‌కుమార్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, అనిల్, కృష్ణవేణి, సునీత పాల్గొన్నారు.

## నేడు శంకర్పల్లికి రానున్న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 18) నేడు శంకర్ పల్లి రైల్వే స్టేషన్ కు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రానున్నారు. సంగారెడ్డి జిల్లా జిల్లా త్రిబుల్ ఐటీ లో పలు అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొని, అక్కడినుండి శంకర్పల్లి రైల్వే స్టేషన్ లో స్పెషల్ ట్రైన్ లో తిరుగు ప్రయాణం కానున్నారు. కేంద్ర రైల్వే మంత్రి రానున్నడంతో రైల్వే డిఆర్ఎం బికె జైన్ శంకర్పల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించారు. రైల్వే అధికారులు మరియు సిబ్బంది శుక్రవారం రోజున శంకర్పల్లి రైల్వే స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేశారు. రైల్వే మంత్రి రాకతో శంకర్పల్లి రైల్వే స్టేషన్ దారిలో ట్రాఫిక్ ఇబ్బంది జరగకుండా రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు.




## గాలి పోచమ్మ దేవాలయం వద్ద సొంత నిధులతో ఫ్లోరింగ్ చేయించిన నేతుల శంకర్ యాదవ్



గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 18) బోనాల పండుగ సందర్భంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ గ్రామానికి చెందిన గాలి పోచమ్మ దేవాలయం వద్ద బోనాలు తీసుకువచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 81 వేల రూపాయల తన సొంత నిధులతో ఫ్లోరింగ్ చేయించిన నేతుల శంకర్ యాదవ్. ఈ కార్యక్రమంలో హైదర్ షాకోట్ బోనాల ఉత్సవాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 18)
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం నాడు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఆపరేషన్ లెనిన్ నగర్ రవికుమార్ తెలిపారు. అల్మాస్గూడ 11 కెవి ఫీడర్ కింద ఉదయం 10:30 నుండి 11 గంటల 30 నిమిషాల వరకు ఆర్ బి రెడ్డి కాలనీ, ఎస్వీఐ కాలనీ, ఎం జె ఆర్ కాలనీ, అల్మాస్గూడ పాత గ్రామం, అల్మాస్గూడ వివేకానంద, అల్మాస్గూడ హనుమాన్ టెంపుల్, ఎస్ ఎస్ రెడ్డి, హరిత హోమ్స్ సాయి ప్రభు, శివ నారాయణపురం, వెంకటేశ్వర కాలనీ, వరలక్ష్మి కాలనీ, మహాలక్ష్మి, సమతా నగర్, సీతా హోమ్స్ ఫేస్ 4, అంగన్వాడీ బడంగ్ పేట్, బడంగ్ పేట్ ఎక్స్ రోడ్స్ లో, విద్యుత్ సరఫరా ఉండదని, 11 కెవి సబ్ స్టేషన్ శ్రీ శ్రీ హోమ్స్ ఫీడర్ కింద మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటిగంట వరకు పవర్ ఉండదని, మధురానగర్, ఇందిరా హిల్స్, శ్రీహిల్స్, శ్రీ శ్రీ హోమ్స్, న్యూ తిరుమల నగర్, టెలిఫోన్ కాలనీ, బృందావన్ కాలనీ, వినాయక హిల్స్ ఫేస్ రెండు మూడు, తిరుమల నగర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు వినియోగదారులు సహకరించాలని కోరారు.

# అప్పుల ఊబిలో మాజీ సర్పంచ్‌లు




- ▶▶ పెండింగ్ బిల్లులు చెల్లించని గత ప్రభుత్వం
- ▶▶ వడ్డీలు కట్టలేక మనోవేదనకు గరవుతున్న మాజీ ప్రజా ప్రతినిధులు
- ▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి

మంచాల, మేజర్ న్యూస్ (జులై 18) : గత ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో అప్పులు తెచ్చి పనులు చేశాం. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు మెడకు చుట్టుకున్నాయి. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక, కుటుంబాన్ని పోషించే స్థితిలో కూడా లేకుండా ఆర్థిక ఇబ్బందులో కొట్టుమిట్టులాడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలి అని మాజీ సర్పంచ్‌లు తమ గోడును వెల్లబోసుకున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాలని గత ప్రభుత్వం సర్పంచ్‌లపై ఒత్తిడి తీసుకొచ్చిందని గత్యంతరం లేక అప్పులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేశామని అంటున్నారు. ప్రస్తుతం ఏ మాజీ సర్పంచ్‌ను కదిలించిన బిల్లుల కోసం ఎదురుచూస్తున్నామని బాధను దిగమింగుతున్నారు. ఒక్కో గ్రామపంచాయతీకి మాజీ సర్పంచ్‌లు సుమారు రూ. 5లక్షల నుంచి 20 లక్షల వరకు పనులు పూర్తి చేసి బిల్లుల కోసం చూస్తున్నామని చెప్తున్నారు. రెండేళ్లు గడుస్తున్నప్పటికీ సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులకు పెండింగ్ బిల్లులు విడుదల కావడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అప్పులిచ్చిన వారి నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పనులు పూర్తిచేసిన కొందరు సర్పంచ్‌లు వడ్డీల భారం మోయలేక స్వంత ఆస్తులు అమ్ముకున్నట్లు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు వాపోతున్నారు.

**★ బిల్లులు చెల్లించి ఎన్నికలకు వెళ్లాలి :**

మండల వ్యాప్తంగా 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అయితే తాము చేసిన అభివృద్ధి పనులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల క్రితమే మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బకాయి వివరాలు జిల్లా కలెక్టర్ల ద్వారా తెప్పించుకున్నట్లు సమాచారం.

**★ అన్నింట్లో ముందుండి అప్పులపాలై..**

మాజీ సర్పంచ్‌లు అధికారంలో ఉన్న సమయంలో అన్నింట్లో ముందున్నారు. పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణం, సెగ్రిగేషన్ షెడ్లు, డంపింగ్ యార్డు, సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు, శిథిలమైన చోట్ల నూతన గ్రామ పంచాయతీ భవనాలతో పాటు పూర్తిచేసినట్లు గ్రామాల్లో అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

**★ స్థానిక ఎన్నికలకు ముందే పెండింగ్ బిల్లులు చెల్లించాలి**



స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి. మంచాల మండలానికి రూ. 3కోట్లు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంది. అప్పులు తెచ్చి గ్రామాల్లో సానిటేషన్, వీధి దీపాలు, మోటర్ల మరమ్మతు, ట్రాక్టర్లకు డీజీల్, డంపింగ్ యార్డు, సీసీ రోడ్లు, ఎంఓఎంబి పనులు ఇతర పనులకు అప్పులు తెచ్చి , తెచ్చిన అప్పులకు వడ్డీ పెరుగుతుండగా మానసిక క్షోభ అనుభవిస్తున్నాను. ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేసి ఆదుకోవాలి.

– బొడ్డు నాగరాజు గౌడ్, మాజీ సర్పంచ్‌ల ఫోరం సంఘం మండల అధ్యక్షుడు, మంచాల

## మీర్‌పేట్‌లో నాకా బంది కార్యక్రమం

★వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి
★లేనిన్ నగర్ చౌరస్తాలో విస్తృతంగా వాహనాల తనిఖీలు





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 18): లేనిన్ నగర్ చౌరస్తాలో వాహనాలను విస్తృతంగా తనిఖీ చేసి,నాకా బాంది కార్యక్రమం నిర్వహించారు. రాచకొండ కమిషనర్ పి సుధీర్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం మీర్ పేట్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నాకా బాంది కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని లెనిన్ నగర్ చౌరస్తాలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేసి సరైన పత్రాలు,నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశామని సిఐ నాగరాజు పేర్కొన్నారు. ప్రతి రోజు వివిధ సమయాలలో ప్రధాన కూడలిలో వాహన తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్ చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన సూచించారు. రానున్న పండగలను ప్రజలందరూ ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని,ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గౌరీ నాయుడు,ట్రాఫిక్ ఆర్ ఐ శ్రీశైలం , ఎస్ఐ లు,సిబ్బంది,మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ▶▶ సీసీ కెమెరాల ఏర్పాటుకు 50వేల రూపాయలు శెట్టి ఎల్లయ్య విరాళం
- ▶▶ మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- ▶▶ తలకొండపల్లి ఎస్సై ఏ శ్రీకాంత్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 18) : నేరాలను అరికట్టడంలో సీసీ కెమరాల పాత్ర ఎంతో ఉంటుందని, మండలంలో ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా విరాళాలు సమకూర్చుకొని సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని తలకొండపల్లి ఎస్సై ఏశ్రీకాంత్ అన్నారు. మండల పరిదిలోని గట్టిప్పల పల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటు కోందరు దాతలు ముందుకు వచ్చి సీసీ కెమరాల ఏర్పాటుకు విరాళాలు అందజేశారు. గట్టిప్పలపల్లి గ్రామం ఎల్లప్పుడు నిఘా వ్యవస్థలో ఉండేందుకు తన వంతు సహాయంగా గ్రామానికి చెందిన శెట్టి ఎల్లయ్య 50వేల రూపాయలు విరాళంగా అందజేశారు. గ్రామ అభివృద్ధి కోరకై తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా సూరిశెట్టి సురేష్ తండ్రి సూరిశెట్టి సింహాయ్య 11వేల రూపాయలు, వీరబ్రహ్మం శ్రీనివాసు తండ్రి ప్రభాకర్ 10వేల రూపాయలు సీసీ కెమెరాలు ఏర్పాటుకు విరాళంగా అందజేశారు. సీసీ కెమరాల ఏర్పాటుకు దాతలు అందజేసిన 71వేల రూపాయల విరాళాలలను మొకురాల అశోక్ గౌడ్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్‌కు అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ నేర రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని నేరాలను అరికట్టడంలోను, నేరస్థులను త్వరగా పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నుకుంట్ల చంద్రశేఖర్, దుబ్బ విజయ్, నవీన్, గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

## లారీతో తొక్కిస్తానని..!

### బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 18): నేను ఇరవై ఏళ్ళుగా ఇదే పని చేస్తున్నా.. నువ్వు నా లారీనే పట్టిస్తావా..? అదే లారీతో నిన్ను తొక్కిస్తానని బెదిరించిన వ్యక్తితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేయాలని బాధితుడు కొందుర్గు పోలీసులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామ సమీపంలో ఈ నెల 12న చెట్లను నరికి లారీలో నింపి ఉంచారనే సమాచారంతో బాధితుడైన ఓ పత్రికకు చెందిన పాత్రికేయుడు బైరమోని మహేష్ సంఘటనా స్థలానికి చేరుకున్నాడు. అప్పటికే లారీ ఏపి29టిబి 1890 నెంబరు గల లారీలో చెట్లను నరికి లోడ్ చేస్తున్న దృశ్యం కంటపడింది. వెంటనే తన కెమెరాలో ఆ దృశ్యాన్ని బందించిన బాధితుడు సదరు లారీ డ్రైవర్‌ను చెట్లను నరకడానికి ఏవైనా అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నించగా అతను లేవని సమాదానం ఇచ్చాడు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా బాధితుడు మహేశ్ ఆటవీశాఖ అధికారికి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. అయితే ఆమన్ గల్ డివిజన్‌కు చెందిన ఆటవీశాఖ అధికారి తాను సంఘటనా స్థలం వద్దకు రావడానికి కొంత సమయం పడుతుందని అంతవరకు పాత్రికేయుడైన మహేశ్‌ను అక్కడే ఉండమని తెలపగా అతను అధికారుల రాకకోసం వేచి చూస్తున్నాడు. ఆ సమయంలో సదరు లారీ యజమానితో పాటు అతని సోదరుడు ఫోన్ చేసి లారీని వదలక పోతే అంతుచూస్తామని బెదిరించారని, 20 ఏళ్లుగా ఇదే వ్యాపారం చేస్తున్నాం.. నువ్వు మా లారీనే పట్టిస్తావా..? అదే లారీతో నిన్ను తొక్కిస్తానని బెదిరించారని, వారి నుండి తనకు ప్రాణహాని ఉందని బాధితుడు కొందుర్గు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు. అయితే బాధితుడి ఫిర్యాదును పోలీసులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం వెనక ఆంతర్యమేమిటని బాధితుడు ప్రశ్నిస్తున్నాడు. ఈ విషయమై మేజర్‌న్యూస్ ప్రతినిధి కొందుర్గు ఎస్ఐని వివరణ కోరే ప్రయత్నం చేయగా ఫోన్‌లో అందుబాటులోనికి రాలేదు. అసలు అక్కడ చెట్లు నరకడానికి అనుమతులు ఉన్నాయా..? లారీలో వాటిని తరలించడానికి ఎవరు అనుమతి ఇచ్చారు. సమాచారం అందుకున్న అధికారులు సదరు లారీ విషయంలో తీసుకున్న చర్యలు ఏంటి అనే పలు విషయాలు ప్రశ్నార్ధకంగా మిగిలిపోయాయి.

## ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం సాంస్కృతిక కళాబృందం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 18): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ప్రచారం నిర్వహిస్తుంది.రంగారెడ్డి జిల్లా కలెక్టర్,డీ.పీ.ఆర్.వోల ఆదేశాల మేరకు శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలోని సామనర్సింహరెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు అనేక సంక్షేమ పథకాలను రూపొందించి, ఇందిర మహిళా శక్తి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. డీఆర్‌డీఏ పీ.డి, ఏపీడి, డీపీఎం, ఎంపీయం, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సారథి కళాకారులు కార్యక్రమంలో అన్నెమల్లె అనిల్ కుమార్, జె.యాదయ్య, విద్యానంద చారీ, శ్రీనివాస్ రాజు, మంద మోహన్, అంజిబాబు, నిఖిలేశ్వర్, షేక్ బాలాజీ, ఫ్రాన్సిస్,స్పర్జన్, రాజు, శివరాల కృష్ణ, మల్లంపల్లి రాజు, వసంత లక్ష్మీ, అమూల్య, మౌనిక, నాగలక్ష్మీ,స్వర్ణ, సంధ్య, కరుణ, సునీత,సత్యవాణి, జ్యోత్స్న, దీక్షిత, కళాకారులు పాల్గొన్నారు.